సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 17 | సంచిక: 175

పేజీలు: 08 | వెల: రూ.2:00

విజయవాడ | బుధవారం 24 జూన్ 2026

Published from Vijayawada, Hyderabad.


## ఘనంగా పద్మపురస్కారాల ప్రదానం

- పద్మభూషణ్ అందుకున్న నటుడు మమ్ముట్టి
- పద్మశ్రీలు అందుకున్న మురళీమోహన్, రాజేంద్రప్రసాద్
- కార్యక్రమంలో ప్రధాని మోడీ తదితరుల హాజరు



న్యూఢిల్లీ,జూన్23(సాక్ష్యం): రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు. ఈ విడతలో మొత్తం 2 పద్మ విభూషణ్, 7 పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కారాలు ప్రదానం చేశారు. సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు ఈ గౌరవాలను

మిగతా 2 లో..



## ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

**ఉచిత బీమా పథకం ప్రారభించనున్న సీఎం**

హైదరాబాద్,జూన్23(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత జీవిత బీమా పథకాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ పథకం

మిగతా 2 లో..



## బాసర సరస్వతీ ఆలయంలో చోరీ

**కాళీమాత ఆలయంలో వెండి కిరీటం చోరీ**

**సిసి కెమెరాలపై బట్టలు కప్పి చోరీకి పాల్పడ్డట్లు గుర్తింపు**

**సమాచారం అందుకుని పరిశీలించిన ఎస్పీ**

నిర్మల్,జూన్23(సాక్ష్యం): బాసరలో కొలువుదీరిన జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో భారీ చోరీ జరిగింది. మొదటి అంతస్తులోని మహంకాళి అమ్మవారి ఆలయంలో తలుపు తాళాలు దొంగలు పగలకొట్టి అమ్మవారి వెండి

మిగతా 2 లో..



## నిజామాబాద్ ఎక్సైజ్ అధికారి మల్లారెడ్డి అరెస్ట్

**నాంపల్లి కోర్టులో హాజరు పర్చిన అధికారులు**

**పలుచోట్ల ఏక కాలంలో ఏసీబీ తనిఖీలు**

**సోదాల్లో భారీగా ఆస్తులు, నగదు గుర్తింపు**

హైదరాబాద్,జూన్23(సాక్ష్యం): నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కొమ్మూరి మల్లారెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసును ఏసీబీ నమోదు చేసింది. అనంతరం ఆయన్ను అరెస్ట్ చేసి నాంపల్లిలోని ఏసీబీ

మిగతా 2 లో..



# 35వేల ఉద్యోగాల కల్పన

**ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం**

- 80కి పైగా అంశాలకు గ్రీన్ సిగ్నల్
- వివిధ ప్రాంతాల్లో పెట్టుబడులకు పెద్దపీట
- పరిశ్రమలు, రాజధాని అభివృద్ధి, డేటా సెంటర్లకు ప్రాధాన్యం
- రూ.34వేల కోట్ల పెట్టుబడుల స్థాపన.. 35వేల ఉద్యోగాల కల్పన
- ఉండవల్లిలో రూ.426 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన
- జ్యుడిషియల్ అకాడమి నిర్మాణానికి రూ.139 కోట్ల వ్యయం
- ఫైవ్‌స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు ప్రోత్సాహకాలు

4 లో

ఏపీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన భేటీలో 80కి పైగా అజెండా అంశాలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పెట్టుబడుల స్థాపనకు పెద్దపీట వేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, రాజధాని అభివృద్ధి, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో తీసుకున్న దాదాపు రూ.34వేల కోట్ల పెట్టుబడుల స్థాపన ద్వారా 35వేల ఉద్యోగాల కల్పన సంబంధించిన నిర్ణయాలకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఉండవల్లిలో రూ.426 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన, ఏపీ జ్యుడిషియల్ అకాడమి నిర్మాణానికి రూ.139 కోట్ల వ్యయంతో పనులు చేపట్టడం తదితర నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతిలో ఫైవ్‌స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ, తిరుపతి, కర్నూలు, అన్నవరం ప్రాంతాల్లోనూ పర్యాటక ప్రాజెక్టులకు క్యాబినెట్ అంగీకారం తెలిపింది.

# మెట్రోకు లైన్ క్లియర్

## కేంద్రమంత్రులతో సీఎం రేవంత్ చర్చలు ఫలప్రదం



- హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్
- ఖట్టర్ నివాసంలో కిషన్ రెడ్డితో కలసి భేటీ
- హైదరాబాద్ మెట్రోపై చర్చల్లో కీలక పురోగతి
- కేంద్రమంత్రులను కలిసాం
- ఎక్స్ వేదికగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్ మెట్రో ఫేజ్-I స్వాధీనం, ఫేజ్-2 విస్తరణపై ఉన్న ఆటంకాలను తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో వరుసగా రెండు రోజులు సమావేశమయ్యారు. తొలుత సోమవారం సాయంత్రం రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. ఇవాళ కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, అశ్వనీ వైష్ణవ్‌లతో కలిసి ఖట్టర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి, దాదాపు అరగంట పాటు పలు అంశాలపై చర్చించారు.

న్యూఢిల్లీ,జూన్23(సాక్ష్యం): హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజయవంతమయ్యాయి. మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్-2 విస్తరణ పనుల్లో ఉన్న అన్ని ప్రధాన ఆటంకాలు ఈ చర్చలతో తొలగిపోయాయి. మంగళవారం ఉదయం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్, జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. మెట్రో విస్తరణ, నిధుల సమీకరణ,

మిగతా 2 లో..



# పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం

- దక్షిణ్ ఎనర్జీ' పరిశ్రమ అగ్నిప్రమాదంలో ఇద్దరు మృతి
- ఘటనపై ఆరా తీసిన సిఎం చంద్రబాబు
- తక్షణ సహాయ చర్యలకు ఆదేశం
- డిప్యూటి సిఎం పవన్, మంత్రి లోకేశ్ తదితరుల దిగ్భ్రాంతి

పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం సంభవించింది. మంగళవారం తెల్లవారుజామున ప్లాస్టిక్ పైరోలిసిస్ ఆయిల్ తయారీ కంపెనీ దక్షిణ్ ఎనర్జీలో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో పలువురు కార్మికులు ఫ్యాక్టరీలోనే చిక్కుకుపోయారు.

4 లో

# హిందీ మనకు అసవరం లేదు

- నీట్‌తో విద్యార్థుల్లో గందరగోళం
- తమిళం, ఇంగ్లీస్ సరిపోతుంది
- కుటుంబ పార్టీలకు తాము వ్యతిరేకం
- ప్రజలంతా తమ కుటుంబమనే భావనతో పాలన
- ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఇక్కడికి వచ్చా
- ప్రజల సంపూర్ణ మద్దతుతో అధికారం చేపట్టాం
- కరూర్ తొక్కిసలాట ఘటన మరచిపోలేని విషాదం
- అసెంబ్లీలో సిఎం విజయ్ కీలక ప్రసంగం



చెన్నై,జూన్23(సాక్ష్యం): తమిళనాడు విద్యార్థుల్లో నీట్ అసమానతల్ని సృష్టిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ అన్నారు. అసమానతలకు కారణమైన నీట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా హిందీ వివాదం, నీట్, కరూర్ తొక్కిసలాట ఘటన వంటి పలు అంశాలను ప్రస్తావించిన విజయ్ విమర్శకులకు గట్టిగా బదులిచ్చారు.

మిగతా 5 లో..

# పేదల ఇళ్లు లాక్కోవడం దుర్మార్గం

**ఇందిరమ్మ రాజ్యమంటూ పేదల ఇళ్ల కూల్చివేత**

- పేదల ఇళ్లను లాక్కుంటున్న రెవెన్యూ మంత్రి
- ఖమ్మం జర్నలిస్టులు ఏం పాపం చేశారు.. వారికి ఇళ్లేవి?
- ఖమ్మం పర్యటనలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు
- కుంభకోణాల గనిగా సింగరేణి మారిపోయింది
- ప్రభుత్వ విధానాలతో సింగరేణి పూర్తిగా నిర్వీర్యం
- మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర విమర్శలు



ఖమ్మం,జూన్23(సాక్ష్యం): సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ఇందిరమ్మ రాజ్యమంటూనే పేదల ఇళ్లు కూలగొడుతోందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైనా పేదలకు అండగా నిలిచి వాళ్లకు గూడు కట్టిస్తుందని తెలిపారు. రెవెన్యూ మంత్రి హయాంలో పేదల ఇళ్లు లాక్కోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో హరీశ్‌రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఖమ్మం కలెక్టర్‌తో మాట్లాడి పేదల గూడు లాక్కుంటే ఊరుకోమని చెప్పామని అన్నారు. ఎవరి స్థలాలు అయితే లాక్కున్నారో.. వారికి వెంటనే స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టివ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే తానే పోరాడుతానని స్పష్టం చేశారు. తాను దగ్గరుండి ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని భరోసా కల్పించారు.

మిగతా 5 లో..

# రైతాంగ సమస్యలు పరిష్కరించండి

- ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించాలి..
- దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలి
- తెలంగాణకు తక్షణమే డీఏపీ, యూరియా సరఫరా చేయాలి
- పప్పధాన్యాలు, నూనెగింజలపై 25 శాతం పరిమితి ఎత్తివేయాలి
- మొక్కజొన్న, జొన్నలను కేంద్రం ఎంస్‌పిపై కొనుగోలు చేయాలి
- తెలంగాణ రైతాంగ ప్రయోజనాల కోసం కేంద్రానికి వినతులు
- కేంద్ర మంత్రులను కలిసిన తుమ్మల, ఉత్తమ్ కుమార్ రెడ్డి



న్యూఢిల్లీ,జూన్23(సాక్ష్యం) : తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని బృందం మంగళవారం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, రైతాంగ ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ, రైతుల ప్రయోజనాల పరిరక్షణ, దేశీయ వంటనూనెల ఉత్పత్తి పెంపుపై విస్తృతంగా చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ లక్ష్యాలను అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్రంగా

మిగతా 2 లో..

## ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ

**బీబీనగర్ 46 పోలింగ్ కేంద్రాలకు బిఎల్‌వోల నియామకం**

హైదరాబాద్,జూన్23(సాక్ష్యం): ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు బీబీనగర్ మండలంలోని 46 పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవల్ అధికారులను (బీఎల్‌వోలు)

మిగతా 5 లో..

సాక్ష్యం



# సంపాదకీయం

## దేశంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రం!

దేశంలో రాజకీయాలు అనూహ్య మలుపు తిరుగుతున్నాయి. ప్రధాన పార్టీలన్నీ దంగయిపోతున్నాయి. బెంగాల్ ఫలితాల తరవాత మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా ఆమెను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ మెజార్టీ ఎమ్మెల్యేలు తీర్మానం చేశారు. ఇక మహారాష్ట్రలో బాలథాక్రే స్థాపించిన శివసేన దాదాపు అంతర్థానం అయ్యే దుస్థితిలో ఉంది. యూపిలో అఖిలేశ్ పార్టీలో సైతం ముసలం పుట్టింది. ఇదంతా యాదృచ్ఛికంగా జరుగుతన్నదని భావించడానికి లేదు. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు వీగిపోయిన తరవాత అధికార బిజెపి వేస్తున్న ఎత్తులకు ప్రాంతీయ పార్టీలు చిత్తవుతున్నాయి. ఇదే ఆయా పార్టీల పునాదులను పెకిలిస్తోందని భావించాలి. ఇదంతా కూడా మళ్లీ డీ లిమిటేషన్, మహిళా బిల్లును గట్టెక్కించే పనిలో అధికార పార్టీ చేస్తున్న కసరత్తుగానే గుర్తించాలి. ఈసారి ఈ రెండు బిల్లును ఎలాగైనా గట్టెక్కించే పనిలో మోడీ ద్వయంయ ఉన్నట్లుగా అర్థం అవుతోంది. ప్రభుత్వం పూర్తిస్థాయిలో ముసాయిదాను సిద్ధం చేసినా పార్లమెంట్‌లో తగిన మద్దతు దక్కుతుందన్న నమ్మకం కలిగితేనే ఈ బిల్లును సభ ముందుకు తీసుకురావాలని వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ చట్టం ఆమోదం పొందాలంటే లోక్‌సభ.. రాజ్యసభల్లో మూడింట రెండు వంతుల ప్రత్యేక మెజారిటీ సాధించాలి. అంతటితో ఈ ప్రక్రియ పూర్తి కాదు. దేశంలోని కనీసం సగంరాష్ట్రాల శాసనసభలు ఈ బిల్లును ఆమోదించి తీరాల్సి ఉంటుంది. సంఖ్యాబలంపై పూర్తి ధీమా వచ్చాకే ఎన్డీయే సర్కార్ ఈ మహిళా బిల్లును అధికారికంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. గతంలో జరిగిన అవమానానికి బద్లా తీసుకునే పనిగా కూడా భావిస్తున్నారు. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ల అమలుపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఈ బిల్లును అమలులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తెరవెనుక పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తోందనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. డీలిమిటేషన్.. సీట్ల పెంపు లాంటి కీలక అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ ఓ సరికొత్త ముసాయిదాను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ వర్షాకాల సమావేశాల్లోనే దీనిని గట్టెక్కించే పనిలో భాగగంఅ బలాన్ని పెంచుకునే ఎత్తులో బిజెపి ఉన్‌ట్లు స్పష్టం అవుతోంది. గతంలో ప్రతగిపాదించినట్లుగానే లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను ఏకంగా 50 శాతం పెంచే ఆలోచనలో మోడీ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలన్న డిమాండ్ దశాబ్దాలుగా ఉంది. ఇటీవల ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు వ్యతిరేకించడంతో అది వీగిపోయింది. బెంగాల్, తమిళనాడు ఎన్నికల తర్వాత విపక్షాల బలం తగ్గడంతో మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్ర ప్రభుత్వం వేగంగా పావులు కదుపుతోంది. మరింత పకడ్బందీగా 133వ రాజ్యాంగ సవరణను తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. ముఖ్యంగా సీట్ల పునర్విభజన సమయంలో దక్షిణాది రాష్ట్రాల నుంచి వస్తున్న అభ్యంతరాలకు చెక్ పెట్టేలా ఈ కొత్త ముసాయిదాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ స్థానాల పెంపు వల్ల జనాభా నియంత్రణ పాటించిన రాష్ట్రాలకు రాజకీయంగా నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే.. రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తిని 1971 జనాభా లెక్కల ఆధారంగానే కొనసాగించాలని కేంద్రం గట్టిగా భావిస్తోంది. అదే సమయంలో ఒక రాష్ట్రం పరిధిలో నియోజకవర్గాల సరిహద్దుల మార్పునకు మాత్రం 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు ప్రచారం సాగుతోంది.ప్రభుత్వం సిద్ధం చేసిన ఈ కొత్త ముసాయిదా లో అత్యంత కీలకమైన అంశం చట్టసభల స్థానాల పెంపు. లోక్‌సభతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను భారీగా పెంచబోతున్నారు. వీలైనంత వరకు అన్ని చోట్లా ఏకంగా 50 శాతం మేర సీట్లను పెంచాలని కేంద్రం భావిస్తోంది.. సాధ్యమైనంత వరకు 50 శాతం పెంపు విధానాన్ని అమలు చేసి.. మహిళలకు తగినన్ని సీట్లు కేటాయించాలని చూస్తున్నారు. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 55, 81, 82తో పాటు 170, 330లకు మార్పులు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న డీలిమిటేషన్ బిల్లులో కూడా తగిన సవరణలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్తులో ఏర్పాటు చేయబోయే నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ ఈ కొత్త సూత్రాల ఆధారంగానే తన పనిని కొనసాగించాల్సి ఉంటుంది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే ముందుగా సభలో మొత్తం సభ్యుల సంఖ్య పెరగాలి. అప్పుడే సిట్టింగ్ ఎంపీలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఈ సీట్ల పెంపు ప్రక్రియతో కేవలం మహిళలకే కాకుండా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కూడా భారీగా రాజకీయ లబ్ది చేకూరనుంది. తాజా ప్రతిపాదనల ప్రకారం చూస్తే.. లోక్‌సభలో ఎస్సీ స్థానాలు ప్రస్తుతమున్న 84 నుంచి ఒకేసారి 136కు పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. అలాగే ఎస్టీల స్థానాలు కూడా 47 నుంచి 70కి పెరగనున్నాయి. ఈ మార్పు చేయడం ద్వారా లోక్‌సభలో షెడ్యూల్డ్ కులాలకు దక్కాల్సిన పూర్తి 16 శాతం కోటా వారికి అందుతుంది. పెరిగిన ఈ కొత్త స్థానాల్లో మహిళా రిజర్వేషన్లను వర్టికల్ విధానంలో పక్కాగా అమలు చేస్తారని ప్రచారం. అంటే పెరిగిన ఎస్సీ.. ఎస్టీ స్థానాల్లో కూడా మూడో వంతు సీట్లను ఆయా వర్గాలకు చెందిన మహిళలకే కేటాయిస్తారు. ఈ మొత్తం రాజకీయ ప్రక్రియను 2029 సాధారణ ఎన్నికల నాటికి పూర్తి చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. డీలిమిటేషన్ విషయంలో పలు రాష్ట్రాల నుంచి వ్యక్తమవుతున్న అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని.. అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపేలా ప్రధానమంత్రి కార్యాలయం ఇప్పటికే ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే భారత రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే ఈ భారీ నిర్ణయం అమలు చేయడం ప్రభుత్వానికి అంత సులభం కాదు. దీనికోసం చట్టసభల్లో స్పష్టమైన సంఖ్యాబలం అత్యవసరం. అందుకే ఇప్పుడు ఆయా పార్టీల్లో పగుళ్లు పడుతున్నాయి. బెంగాల్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో దాదాపు ఆయా ప ఆర్టీలకు వణుకు పుట్టించేలా చీలికలు మొదలయ్యాయి. దీంతో లోక్‌సభలో, రాజ్యసభలో సంపూర్ణ మెజార్టీ కోసం యత్నాలు మొదలయ్యాయని భావించాలి. తమిళనాడులో కూడా డిఎంకె పరోక్షంగా మద్దతు ఇస్తుందని భావిస్తున్నారు. కాంగ్రెస్‌పై గుర్రుగా ఉన్న ఆ పార్టీ,ఇండి కూటమితో కలసి వెళ్లకపోవచ్చు. మొత్తంగా రానున్న రోజుల్లో ఈ ముఖచిత్రం మరింత స్పష్టంగా ఆవిష్కృతం కానుంది.

## ఘనంగా పద్మపురస్కారాల ప్రదానం

మొదటిపేజీ తరువాయి..

అందుకున్నారు. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించింది. అలాగే ప్రముఖ వైద్య




నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు ప్రదానం చేశారు. తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. క్రికెటర్ రోహిత్ శర్మకు కూడా పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి అందజేశారు. ప్రఖ్యాత మలయాళ పాత్రికేయుడు పి.నారాయణన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కేటీ థామస్ పద్మవిభూషణ్ అందుకోగా.. సినీ రంగ ప్రముఖులు మమ్ముట్టి, అల్కా యాగ్నిక్‌తో పాటు ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు పద్మ భూషణ్ పురస్కారాలను అందుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి నేడు పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నవారిలో సినీ నటులు మాగంటి మురళీ మోహన్, రాజేంద్రప్రసాద్ ఉన్నారు. అలాగే, వీరితో పాటు సినీనటుడు మాధవన్, క్రికెటర్ రోహిత్ శర్మ, పలు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ పురస్కారాలను అందుకున్నారు. దేశంలోని పలు రంగాల్లో విశేష సేవలందించిన వారికి భారత గణతంత్ర దినోత్సవం వేళ కేంద్రం మొత్తం 131 మందికి పద్మ పురస్కారాలకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. తొలి విడతలో 66 మందికి అందజేయగా.. మిగతా వారికి మంగళవారం ప్రదానం చేశారు. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, గజేంద్రసింగ్ షెకావత్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్రోకు లైన్ క్లియర్

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర-రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంపై ఈ సమావేశంలో అందరూ ఒక ఏకాభిప్రాయానికి వచ్చారు. మెట్రో ప్రాజెక్టును ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిష్ఠాత్మక ఆర్థిక సలహా సంస్థను కన్‌స్టలెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ ప్రధాన అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వనుంది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో.. దానికి సంబంధించిన అప్పులు, ఈక్విటీ విలువ రుణ సేకరణపై రోడ్ మ్యాప్ తయారు చేస్తుంది. ఫేజ్-2 కింద ప్రతిపాదించిన కారిడార్ల నిర్మాణ వ్యయం ఎంత అవుతుంది? నిధుల కోసం ఏయే అంతర్జాతీయ రుణ సంస్థలను ఎంచుకోవాలి? అనే అంశాలపై నివేదిక అందిస్తుంది. ఈ కన్‌స్టలెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తదుపరి అడుగులు వేస్తాయి. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కేందప్రభుత్వ ప్రతినిధితో పాటు తెలంగాణ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి సమన్వయ సభ్యులుగా వ్యవహరిస్తారు. కేంద్ర నిబంధనల ప్రకారం డీపీఆర్ లలో మార్పులు చేస్తూ, పనుల అనుమతుల ప్రక్రియను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ పరిణామంతో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ఆమోదం లభించడం సులభతరం కానుంది. ఇది హైదరాబాద్ నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చడమే కాక, భవిష్యత్తు ప్రజా రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవనుంది. కేంద్రమంత్రి ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో.. హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. మెట్రో ప్రాజెక్టుకు అప్పులు, రెండో ఫేజ్‌కు అనుమతులు, నిధులు కావాలని సీఎం రేవంత్ కోరినట్లు సమాచారం. సమావేశంలో సీఎస్ రామకృష్ణ రావు, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. రెండు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే ఉన్నారు. కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలతో బిజీబిజీగా గడుపు తున్నారు. ఇప్పటికే ఢిల్లీలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిశారు. అలాగే, తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. మధ్యాహ్నం 1 గంటకు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద జోషిని ఇరువురు మంత్రులు కలవనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని కోరనున్నారు. అనంతరం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై.. యూరియా సరఫరా పెంచాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేయనున్నారు.

ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో,



మంగళశారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో రేవంత్ సమావేశమయ్యారు. ప్రధానంగా హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణపైనే చర్చ జరిగింది. రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలవడంపై కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు.'కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండుసార్లు నాకు లేఖ రాశారు. 22వ తేదీన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, 23వ తేదీన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయించాను. మెట్రో రైల్ విస్తరణపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్ మంత్రిగా ఉన్న నేను రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పనిచేస్తా' అని ఎక్స్‌లో కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రైతాంగ సమస్యలు పరిష్కరించండి

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తుమ్మల వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరించగా, 70 వేల మందికిపైగా రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. రాబోయే మూడేళ్లలో ఈ విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భారత్ ప్రస్తుతం వంటనూనెల అవసరాల్లో దాదాపు 60 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన ఔఇక్ష-క్షఖ కార్యక్రమం దేశ ఆర్థిక వ్యవస్థకు, రైతాంగానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. అయితే ఇటీవల క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 44 శాతం నుంచి 16 శాతానికి తగ్గించడం వల్ల దేశీయ ఆయిల్ పామ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దిగుమతి సుంకం తగ్గింపుతో విదేశాల నుంచి చౌక ధరలకు పామాయిల్ దిగుమతులు పెరిగి దేశీయ మార్కెట్లో ధరలు పడిపోతున్నాయని, దీనివల్ల ఆయిల్ పామ్ రైతులు ఉత్పత్తి చేస్తున్న ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లకు గిట్టుబాటు ధర లభించడం లేదని వివరించారు. దీర్ఘకాలిక పంట అయిన ఆయిల్ పామ్ సాగుకు రైతులు భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో ధరల అనిశ్చితి రైతుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. దిగుమతి సుంకాన్ని తిరిగి 44 శాతానికి పెంచడం ద్వారా దేశీయ ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన ఆత్మనిర్భర్ భారత్, ఎడిబుల్ ఆయిల్ స్వయం సమృద్ధి లక్ష్యాలు కూడా సాధ్యమవుతాయని మంత్రులు పేర్కొన్నారు. అలాగే ఆయిల్ పామ్ రైతులకు కనీస గ్యారంటీ ధర విధానాన్ని అమలు చేసే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలించాలని కోరారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఆయిల్ పామ్ రైతుల భవిష్యత్తు దృష్ట్యా దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించి రైతులకు భరోసా కల్పించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని మంత్రులు విజ్ఞప్తి చేశారు.

## నిజామాబాద్ ఎక్సైజ్ అధికారి మల్లారెడ్డి అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరిచింది. అక్రమాలకు పాల్పడి ఆస్తులు సంపాదించినట్లు మల్లారెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం హైదరాబాద్‌లోని మచ్చబొల్లారం, నిజామాబాద్‌లోని ప్రగతినగర్‌లోని మల్లారెడ్డి నివాసాలతో పాటు ఆయన బంధువుల ఇళ్లలో ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ తనిఖీల్లో మల్లారెడ్డికి చెందిన పలు ఆస్తులను గుర్తించారు. 4 ఇళ్లు, ఒక వాణిజ్య భవనం, 8 ఖాళీ ప్లాట్లు, 10.23 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు తేల్చారు. ఆయన వద్ద సుమారు రూ.3.31లక్షల నగదు, రూ.50లక్షల బ్యాంకు నిల్వలు, మల్లారెడ్డి భార్య, కుటుంబ సభ్యుల పేర్లపై 3 బ్యాంకు లాకర్లు ఉన్నట్లు గుర్తించారు. విచారణలో భాగంగా వీటిని త్వరలో తెరవనున్నారు. సోదాల్లో గుర్తించిన మొత్తం ఆస్తుల విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు రూ.3కోట్లుగా అంచనా వేశారు. మార్కెట్ విలువ ప్రకారం అనేక రెట్లు అధికంగా ఉండే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. మల్లారెడ్డిని నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరు పరిచిన అనంతరం రిమాండ్‌కు పంపారు.

## బాసర సరస్వతీ ఆలయంలో చోరీ

మొదటిపేజీ తరువాయి..

కిరీటంతోపాటు హుండీని దొంగిలించారు. మంగళవారం తెల్లవారుజామున అమ్మవారికి అభిషేకం చేసేందుకు దేవాలయంలోకి పురోహితులు వెళ్లారు. అమ్మవారి ఆలయంలో చోరీ జరిగిన విషయాన్ని వారు గుర్తించారు అనంతరం దేవస్థానం అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సరస్వతి అమ్మవారి ఆలయంలోని పై అంతస్తులో ఉన్న మహంకాళి అమ్మవారి వెండి కిరీటంతో పాటు హుండీని దుండగులు ఎత్తుకెళ్లారు. గర్భగుడి తాళాలు పగులగొట్టి మరీ ఈ దోపిడీకి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. మంగళవారం తెల్లవారుజామున సుప్రభాత సేవ, పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాస్ గుడికి వచ్చిన సందర్భంగా తాళాలు పగులగొట్టి ఉండటం గుర్తించాడు. వెంటనే ఈ విషయాన్ని ఆలయ భద్రతా సిబ్బందికి సమాచారం



అందించారు. ఆలయ భద్రతా సిబ్బంది ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆలయ పూజారి చేత తలుపులు తెరిపించారు. ఆ సమయంలో అమ్మవారికి అలంకరించిన వెండి కిరీటంతో పాటు హుండీని అపహరించినట్లు పోలీసులు గుర్తించారు.కాగా, సీసీ కెమెరాలపై వస్త్రాలు కప్పి దొంగలు ఆలయంలోకి ప్రవేశించినట్లుగా పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. చోరీకి పాల్పడిన హుండీలో నుంచి డబ్బులు తీసుకుని, తర్వాత హుండీని వ్యాసగుడి సమీపంలో పడేసినట్లుగా పోలీసులు గుర్తించారు. బాసర ఆలయంలో చోరీ గురించి సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఘటనాస్థలిని పరిశీలించారు. చోరీ జరిగిన తీరు, సేకరించిన ప్రాథమిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీల పరిశీలన తదితర అంశాలపై అధికారులతో సమావేశమయ్యారు. కేసును అన్ని కోణాల్లో విచారించి నిందితులను త్వరితగతిన అరెస్టు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

కింద అర్హులైన ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.1.20 కోట్ల వరకు ఉచిత జీవిత బీమా రక్షణ కల్పించనున్నారు. సహజ మరణం, ప్రమాద మరణం వంటి సందర్భాల్లో బీమా ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్‌తో రాష్ట్ర మంత్రుల భేటీ

న్యూఢిల్లీ,జూన్23(సాక్ష్యం): కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గ్రీన్



ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టాలని కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిన వెంటనే స్పందించి.. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరఫున ఫీజిబులిటీ సర్వే చేసినందుకు రామ్మోహన్ నాయుడికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఫీజిబులిటీ సర్వేలో ప్రతిపాదిత స్థలం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతిపాదన చేసినట్లు చెప్పారు. అక్కడ త్వరగా ఫీజిబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రికి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

JM Financial

JM ఫైనాన్షియల్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
కార్పోరేట్ ఐడెంటిఫికేషన్ నం.: U67190MH2007PLC174287
రిజిస్టర్డ్ ఆఫీస్: 7వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠే మార్గ్, ప్రభాదేవి, ముంబై-400 025
అధీకృత అధికారి: ఆర్ ముకుంతన్, ఇమెయిల్: r.mukunthan@jmfl.com
ఫోన్: 90000 01027 వెబ్‌సైట్: www.jmfinancialarc.com

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద)
(స్థిరాస్తి కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) ప్రకారం, పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (పూర్వపు మాగ్మా ఫిన్‌కార్ప్ లిమిటెడ్) నుండి తేది 30.06.2022 నాటి అసైన్‌మెంట్ ఒప్పందం ద్వారా, **ఎండి ఫరీద్** (ఇకపై **"రుణగ్రహీత"గా** పేర్కొనబడుతారు) కి సంబంధించిన ఆర్థిక ఆస్తులను, వాటి కోసం సృష్టించబడిన అంతర్లీన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ మరియు వాటిపై గల అన్ని హక్కులు, యాజమాన్యం మరియు ప్రయోజనాలతో కలిపి 'రిటైల్ జూన్ 2022 - ట్రస్ట్' యొక్క ట్రస్టీ హోదాలో వ్యవహరిస్తున్న జెఎమ్ ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (ఇకపై **"JMFARC"**గా పేర్కొనబడుతుంది) స్వాధీనం చేసుకున్నది. సదరు **JMFARC** యొక్క అధీకృత అధికారిగా, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 ద్వారా లభించిన అధికారాలను వినియోగించుకొని, లోన్ అకౌంట్ నం: **HL/0089/H/13/000054** ద్వారా రుణగ్రహీత **జబీన్ ఎండి** (ఇకపై **"సహ-రుణగ్రహీత"**గా పేర్కొనబడుతారు) కి తేది **30.03.2026న** ఒక డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది. సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తేది **28.03.2026** నాటికి బాకీ ఉన్న మొత్తమైన **రూ. 28,86,155/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల ఎనభై ఆరు వేల ఒక వంద యాభై ఐదు మాత్రమే)** ను, దానితో పాటు ఒప్పందం ప్రకారం వర్తించే వడ్డీ రేటును మరియు చెల్లించే తేదీ వరకు గల ఖర్చులు, రుసుములు, వ్యయాలను పూర్తిగా తిరిగి చెల్లించవలసిందిగా సదరు నోటీసు ద్వారా రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలను కోరడమైనది.
రుణగ్రహీత/సహ-రుణగ్రహీత నిర్ణీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, JMFARC యొక్క అధీకృత అధికారిగా, SARFAESI చట్టంలోని సెక్షన్ 14 మరియు సంబంధిత నియమాలలోని రూల్ 8 ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, ఈ క్రింది షెడ్యూల్‌లో వివరించిన ఆస్తిని (ఇకపై **"సదరు ఆస్తి"**గా పేర్కొనబడుతుంది) **22 జూన్, 2026 తేదీన** స్వాధీనం చేసుకున్నానని రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడం జరుగుతుంది.
రుణగ్రహీత/సహ-రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరపవద్దని దీని ద్వారా హెచ్చరించడమైనది. ఒకవేళ అటువంటి లావాదేవీలు జరిపినట్లయితే, బాకీ మొత్తం **28.03.2026 నాటికి రూ. 28,86,155/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల ఎనభై ఆరు వేల ఒక వంద యాభై ఐదు మాత్రమే)** దీనిపై వడ్డీ మరియు **29.03.2026** నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు అయ్యే ఖర్చులు మరియు ఇతర చార్జీలు JMFARC యొక్క చార్జ్ కి లోబడి ఉంటాయి.
తాకట్టు పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలకు సూచించడమైనది.

| లోన్ అకౌంట్ నంబర్లు | షెడ్యూల్ - పేర్కొన్న ఆస్తి వివరణ |
|---|---|
| HL/0089/H/13/000054 | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు రూరల్ మండలం, నవలకుల గార్డెన్స్ పంచాయితీ పరిధిలోని అల్లిపురం మజరా, నవలకుల గార్డెన్స్ ప్రాంతం, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పట్టా నం. 35, సర్వే నం. 180లో ఎక 4.40 సెంట్లు మరియు సర్వే నం. 180/1-5లో ఎక 0.45 సెంట్లు, మొత్తం ఎక. 4.95 సెంట్లు విస్తీర్ణం గల భూమిలో; ఎక. 2.42 సెంట్లు విస్తీర్ణంలో, అందులో సగం వాటా అవిభక్త 1/2 వాటా అయిన ఎక 1.21 సెంట్లు విస్తీర్ణంలో, ఎక. 0.20 సెంట్లు, లేదా 121 అంకణాలు లేదా 968 చదరపు గజాల ఖాళీ స్థలం. **సరిహద్దులు:** తూర్పు: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, దక్షిణం: పఠాన్ ఖాదర్‌వలి స్థలం, పడమర: చౌకుల యాదవయ్య స్థలం, ఉత్తరాన: మహమ్మద్ సాహెరా భాను స్థలం; ఈ హద్దుల మధ్య 121 అంకణాలు లేదా 968 చదరపు గజాల ఖాళీ స్థలం, అన్ని రకాల అనుభోగ హక్కులతో సహా. |

సం/-
అధీకృత అధికారి
జెఎం ఫైనాన్షియల్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
Retail June 2022 - Trustకు ట్రస్టీ హోదాలో వ్యవహరిస్తూ
ప్రదేశం: నెల్లూరు (ఆంధ్రప్రదేశ్)
తేది: 24.06.2026

JM Financial

JM ఫైనాన్షియల్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
కార్పోరేట్ ఐడెంటిఫికేషన్ నం.: U67190MH2007PLC174287
రిజిస్టర్డ్ ఆఫీస్: 7వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠే మార్గ్, ప్రభాదేవి, ముంబై-400 025
అధీకృత అధికారి: ఆర్ ముకుంతన్, ఇమెయిల్: r.mukunthan@jmfl.com
ఫోన్: 90000 01027 వెబ్‌సైట్: www.jmfinancialarc.com

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద)
(స్థిరాస్తి కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) ప్రకారం, పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (పూర్వపు మాగ్మా ఫిన్‌కార్ప్ లిమిటెడ్) నుండి తేది 28.02.2023 నాటి అసైన్‌మెంట్ ఒప్పందం ద్వారా, **చంద్రన్ చింత** (ఇకపై **"రుణగ్రహీత"గా** పేర్కొనబడుతారు) కి సంబంధించిన ఆర్థిక ఆస్తులను, వాటి కోసం సృష్టించబడిన అంతర్లీన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ మరియు వాటిపై గల అన్ని హక్కులు, యాజమాన్యం మరియు ప్రయోజనాలతో కలిపి 'రిటైల్ జూన్ 2022 - ట్రస్ట్' యొక్క ట్రస్టీ హోదాలో వ్యవహరిస్తున్న జెఎమ్ ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (ఇకపై **"JMFARC"**గా పేర్కొనబడుతుంది) స్వాధీనం చేసుకున్నది. సదరు **JMFARC** యొక్క అధీకృత అధికారిగా, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 ద్వారా లభించిన అధికారాలను వినియోగించుకొని, లోన్ అకౌంట్ నం: **HL/0089/H/13/000059** ద్వారా రుణగ్రహీత **చింత విజయ కుమారి** (ఇకపై **"సహ-రుణగ్రహీత"**గా పేర్కొనబడుతారు) కి తేది **23.03.2026న** ఒక డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది. సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తేది **23.03.2026** నాటికి బాకీ ఉన్న మొత్తమైన **రూ. 5,15,66,241/- (రూపాయలు ఐదు కోట్ల పదిహేను లక్షల అరవై ఆరు వేల రెండు వందల నలభై ఒకటి మాత్రమే)** ను, దానితో పాటు ఒప్పందం ప్రకారం వర్తించే వడ్డీ రేటును మరియు చెల్లించే తేదీ వరకు గల ఖర్చులు, రుసుములు, వ్యయాలను పూర్తిగా తిరిగి చెల్లించవలసిందిగా సదరు నోటీసు ద్వారా రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలను కోరడమైనది.
రుణగ్రహీత/సహ-రుణగ్రహీత నిర్ణీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, JMFARC యొక్క అధీకృత అధికారిగా, SARFAESI చట్టంలోని సెక్షన్ 14 మరియు సంబంధిత నియమాలలోని రూల్ 8 ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, ఈ క్రింది షెడ్యూల్‌లో వివరించిన ఆస్తిని (ఇకపై **"సదరు ఆస్తి"**గా పేర్కొనబడుతుంది) **22 జూన్, 2026 తేదీన** స్వాధీనం చేసుకున్నానని రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడం జరుగుతుంది.
రుణగ్రహీత/సహ-రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరపవద్దని దీని ద్వారా హెచ్చరించడమైనది. ఒకవేళ అటువంటి లావాదేవీలు జరిపినట్లయితే, బాకీ మొత్తం **23.03.2026 నాటికి రూ. 5,15,66,241/- (రూపాయలు ఐదు కోట్ల పదిహేను లక్షల అరవై ఆరు వేల రెండు వందల నలభై ఒకటి మాత్రమే)** దీనిపై వడ్డీ మరియు **24.03.2026** నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు అయ్యే ఖర్చులు మరియు ఇతర చార్జీలు JMFARC యొక్క చార్జ్ కి లోబడి ఉంటాయి.
తాకట్టు పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలకు సూచించడమైనది.

| లోన్ అకౌంట్ నంబర్లు | షెడ్యూల్ - పేర్కొన్న ఆస్తి వివరణ |
|---|---|
| HL/0089/H/13/000059 | నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, నెల్లూరు మున్సిపాలిటీ, నెల్లూరు బిట్-1, న్యూ మిలిటరీ కాలనీలోని సర్వే నంబర్లు 2035 మరియు 2036/1 లలో ఆమోదించబడిన గృహ స్థలాలుగా విభజించబడిన వాటిలో, ప్లాట్ నం. 139, వార్డు నం. 2, డోర్ నం. 1060, అసెస్‌మెంట్ నం. 39810 వద్ద ఉన్న పైకప్పు కలిగిన ఇల్లు మరియు స్థలం మొదలైనవి. దీని సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం. 147, దక్షిణం: ప్లాట్ నం. 140, పడమర: లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం. 138. ఈ సరిహద్దుల మధ్య 33 1/3 అంకణాలు లేదా 222.969 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం, అందులో 528 చదరపు అడుగులు లేదా 49.052 చదరపు మీటర్ల విస్తీర్ణంలో పైకప్పుతో కూడిన నిర్మాణం. ఇందులో తలుపులు, డోర్ ఫ్రేమ్స్, కిటికీలు, రాక్‌లు, సీలింగ్ సామాగ్రి, ఒక అడుగు స్థలం, విద్యుత్ ఫిట్టింగ్‌లు, నీటి సదుపాయాలు, మరుగుదొడ్డి మరియు దానికి సంబంధించిన అన్ని అనుబంధ హక్కులు ఉన్నాయి). అలాగే, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, నెల్లూరు మున్సిపాలిటీ, నెల్లూరు బిట్-1, న్యూ మిలిటరీ కాలనీలోని సర్వే నంబర్లు 2035 మరియు 2036/1 లలో ఆమోదించబడిన గృహ స్థలాలలో, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ వార్డు 25/II, డోర్ నం. 229, ఉత్తర వైపున ఉన్న ప్లాట్ నం. 138, 33 1/3 అంకణాలు లేదా 222.969 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ స్థలం మొదలైనవి; దీని సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం. 145లోని స్థలం... ఈ ఆస్తికి చెందిన సొంత కాంపౌండ్ వాల్‌ను ఆనుకుని; దక్షిణం: ప్లాట్ నం. 139 మరియు కొనుగోలుదారుని ఇల్లు మరియు స్థలం; పడమర: లేఅవుట్ రోడ్డు; ఉత్తరం: ప్లాట్ నం. 137 ఈ ఆస్తికి చెందిన సొంత కాంపౌండ్ వాల్‌ను ఆనుకుని. ఈ సరిహద్దుల మధ్య 33 1/3 అంకణాల లేదా 222.969 చదరపు మీటర్ల ఖాళీ స్థలం మరియు తూర్పు, ఉత్తర దిశలలోని 100 అడుగుల పొడవు గల కాంపౌండ్ గోడలు, అలాగే వీటికి సంబంధించిన అన్ని అనుబంధ హక్కులు. |

సం/-
అధీకృత అధికారి
జెఎం ఫైనాన్షియల్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
Retail June 2022 - Trustకు ట్రస్టీ హోదాలో వ్యవహరిస్తూ
ప్రదేశం: నెల్లూరు (ఆంధ్రప్రదేశ్)
తేది: 24.06.2026

# జొన్నగిరిలో నేడు బంగారు గని ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శ్రీకారం

## దేశ బంగారు పటంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక స్థానం
## రూ.405 కోట్ల ప్రాజెక్టుతో 700 మందికి ఉపాధి అవకాశాలు

సాక్ష్యం , విశాఖపట్నం

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో ఏర్పాటు చేసిన బంగారు గని ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. అలాగే ప్రాజెక్టు విస్తరణలో భాగంగా రెండో యూనిట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. రూ.405 కోట్ల వ్యయంతో జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంయుక్తంగా ఈ బంగారు గని, ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశాయి. ఇప్పటికే ట్రయల్ రన్స్ విజయవంతంగా పూర్తికాగా, ముఖ్యమంత్రి ప్రారంభోత్సవంతో వాణిజ్య ఉత్పత్తి అధికారికంగా ప్రారంభం కానుంది. ఇప్పటివరకు దేశంలో బంగారు గనులంటే ప్రధానంగా కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ గుర్తుకు వచ్చేది. అయితే జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ కూడా దేశ బంగారు పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించనుంది. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ బంగారు గని ప్రాజెక్టుగా ఇది గుర్తింపు పొందుతోంది. ప్రభుత్వం కేటాయించిన 1,500 ఎకరాల్లో తొలి దశలో 600 ఎకరాల్లో మైనింగ్



కార్యకలాపాలు చేపట్టగా, అవసరమైన ప్రాసెసింగ్ ప్లాంట్లు ఇప్పటికే ఏర్పాటు చేశారు. రెండో దశలో మిగిలిన ప్రాంతానికి విస్తరణ చేపట్టనున్నారు. మొదటి ఏడాదిలో 400 కిలోల బంగారం ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోగా, తదుపరి ఏడాది నుంచి 900 కిలోలకు, అనంతరం సంవత్సరానికి 2 టన్నుల వరకు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని సంస్థలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 700 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. బంగారం ఉత్పత్తి విలువపై రాష్ట్ర ప్రభుత్వానికి 4 శాతం రాయల్టీ లభించనుంది. ప్రస్తుత అంచనాల ప్రకారం 400 కిలోల ఉత్పత్తిపై సుమారు రూ.57 కోట్లు, 900 కిలోల ఉత్పత్తిపై రూ.144 కోట్ల వరకు రాయల్టీ ఆదాయం ప్రభుత్వానికి వచ్చే అవకాశం ఉంది. కార్యక్రమ షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి ఉదయం 11:45 గంటలకు జొన్నగిరికి చేరుకుని తొలి యూనిట్‌ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12:20 గంటలకు రెండో యూనిట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత పట్టికొండ నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమవుతారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం

**80కి పైగా అంశాలకు గ్రీన్ సిగ్నల్**

**వివిధ ప్రాంతాల్లో పెట్టుబడులకు పెద్దపీట**

**పరిశ్రమలు, ఐటీ,పర్యాటకం, రాజధాని అభివృద్ధి, డేటా సెంటర్లకు ప్రాధాన్యం**

**రూ.34వేల కోట్ల పెట్టుబడుల స్థాపన ద్వారా 35వేల ఉద్యోగాల కల్పన**

**ఉండవల్లిలో రూ.426 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన**

**జ్యుడిషియల్ అకాడమీ నిర్మాణానికి రూ.139 కోట్ల వ్యయం**

**అమరావతిలో ఫైవ్‌స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు ప్రోత్సాహకాలు**

అమరావతి,జూన్23: ఏపీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన భేటీలో 80కి పైగా అజెండా అంశాలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పెట్టుబడుల స్థాపనకు పెద్దపీట వేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పరిశ్రమలు, ఐటీ, పర్యాటకం, రాజధాని అభివృద్ధి, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో తీసుకున్న దాదాపు రూ.34వేల కోట్ల పెట్టుబడుల స్థాపన ద్వారా 35వేల ఉద్యోగాల కల్పన సంబంధించిన నిర్ణయాలకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఉండవల్లిలో రూ.426 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన, ఏపీ జ్యుడిషియల్ అకాడమి నిర్మాణానికి రూ.139 కోట్ల వ్యయంతో పనులు చేపట్టడం మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అనంతపురం, కడప జిల్లాల్లో సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు భూముల కేటాయింపులు, బయోగ్యాస్ ఎ÷-లాంట్ల



తదితర నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతిలో ఫైవ్‌స్టార్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ, తిరుపతి, కర్నూలు, అన్నవరం ప్రాంతాల్లోనూ పర్యాటక ప్రాజెక్టులకు క్యాబినెట్ అంగీకారం తెలిపింది. ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. అమరావతి ల్యాండ్ పూలింగ్ స్కీమ్ మొదటి, రెండో దశ కోసం సీఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లకు సంబంధించి 95 తాత్కాలిక పోస్టుల మంజూరుకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 30 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర కేబినెట్ శుభవార్త చెప్పింది. ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వరంగ సంస్థలు, గురుకుల విద్యాసంస్థలు, సొసైటీ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్ల పెంపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, మెమో-57 ప్రకారం 2004 సంవత్సరానికి ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన సుమారు 11 వేల మంది ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ నుంచి పాత పెన్షన్ విధానం అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపడంతో ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం

## దక్షిణ్ ఎనర్జీ' పరిశ్రమ అగ్నిప్రమాదంలో ఇద్దరు మృతి
## ఘటనపై ఆరా తీసిన సిఎం చంద్రబాబు.. తక్షణ సహాయ చర్యలకు ఆదేశం
## డిప్యూటి సిఎం పవన్, మంత్రి లోకేశ్ తదితరుల దిగ్భ్రాంతి

అనకాపల్లి,జూన్23:

పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం సంభవించింది. మంగళవారం తెల్లవారుజామున ప్లాస్టిక్ పైరోలిసిస్ ఆయిల్ తయారీ కంపెనీ దక్షిణ్ ఎనర్జీలో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో పలువురు కార్మికులు ఫ్యాక్టరీలోనే చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో ఇద్దరు స్పందించారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరోవైపు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని



కార్మికులు మృతిచెందగా.. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. ఘటన గురించి తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుంది. మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మరోవైపు పోలీసులూ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు.అనకాపల్లి జిల్లా పరవాడలోని ఫార్మా సిటీలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మా సిటీలోని 'దక్షిణ్ ఎనర్జీ' పరిశ్రమలో జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోవడంపై సంతాపం వ్యక్తం చేశారు. మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలాగే, ఈ ప్రమాదంలో గాయపడిన బాధితులను తక్షణమే ఆదుకోవాలని, అత్యంత మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలని వేగవంతం చేశామని అధికారులు తెలిపారు. ప్రమాద తీవ్రతను గమనించి ఫార్మా సిటీ అగ్నిమాపక కేంద్రం నుంచి రెండు, పరవాడ కేంద్రం నుంచి మరొక ఫైర్ ఇంజన్‌ను తక్షణమే ఘటనా స్థలానికి తరలించారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు. ఇకపోతే అగ్నిప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా ప్రార్థిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. 'దక్షిణ ఎనర్జీ కెమికల్ ఫ్యాక్టరీ'లో జరిగిన అగ్ని ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రమాదంపై ఆరా తీసిన ఉపముఖ్యమంత్రి... ఇద్దరు కార్మికులు మరణించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు కార్మికులు మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని పవన్‌కు అధికారులు తెలియజేశారు. పరిశ్రమల్లో ప్రమాదాలను నివారించడానికి తీసుకుంటున్న చర్యలను సమీక్షించాలని డిప్యూటీ సీఎం సూచించారు. విశాఖపట్నం పరిసర పారిశ్రామిక ప్రాంతాల్లోని అన్ని సంస్థల్లో తక్షణమే భద్రతా తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. అగ్నిప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఫార్మాసిటీ ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కూడా స్పందించారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందడం విషాదకరమని పేర్కొన్నారు. గాయపడిన కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాల అమలు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని తేల్చి చెప్పారు. ప్రమాదంపై పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు కూడా విచారం వ్యక్తం చేశారు. ఈ అగ్నిప్రమాదం దురదృష్టకరమని, క్షతగాత్రులకు అధికార యంత్రాంగం మెరుగైన వైద్యం అందిస్తోందని పేర్కొన్నారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని.. పూర్తి వివరాలు త్వరలోనే తెలుస్తాయని అన్నారు.

## ఎమ్మెల్సీ పేరుతో టిటిడిలో నకిలీ లేఖ

కాకినాడ,జూన్23: డీపీ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ పేరుతో నకిలీ టీటీడీ లేఖ కలకలం రేపుతోంది. టీటీడీ దర్శనం కోసం ఎమ్మెల్సీ లెటర్ హెడ్‌తో నకిలీ సిఫార్స్ లేఖ తయారు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులో వచ్చింది. ఈ వ్యవహారంపై కాకినాడ సర్పవరం స్టేషన్‌లో ఎమ్మెల్సీ రాజశేఖర్ ఫిర్యాదు చేశారు. అప్పన్న అనే వ్యక్తి తన సంతకాన్ని ఫోర్జరీ చేసి టీటీడీ లేఖ ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నెల 25న తిరుమల శ్రీవారి దర్శనం కోసం నకిలీ లేఖ సిఫార్సు చేశారని వెల్లడించారు. అప్పన్న అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆధారాలతో సహ ఎమ్మెల్సీ ఫిర్యాదు చేశారు. తన పేరు, హోదా, సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలను రూపొందించిన వ్యక్తిపై సమగ్ర విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఎమ్మెల్సీ రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

## 11వేల మంది ఉద్యోగులకు లబ్ధి

అమరావతి,జూన్23: రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఏపీ సచివాలయ సిపిఎస్ ఉద్యోగుల అసోసియేషన్ స్వాగతించింది. జ.వోనెం.57 అమలుపై సీపీఎస్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. కేబినెట్ నిర్ణయంతో రాష్ట్రంలోని 11 వేల మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. వెటరన్, ఫ్యామిలీ అఖా కంట్రిబ్యూషన్‌పై స్పష్టతనిచ్చిన సర్కార్.. 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపించింది. ఉద్యోగుల గ్రాడ్యుటీ మేరకు ఫ్యామిలీ పెన్షన్ మంజూరుకు నిర్ణయం తీసుకుంది. దీంతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు అఖా అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అఖా అసోసియేషన్ పేర్కొంది. ఏపీ కేబినెట్ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారని ఏపీఎన్‌జీవో అధ్యక్షుడు విద్యాసాగర్ అన్నారు. సీపీఎస్ నుంచి ఓపీఎస్‌లోకి మెమో 57 ప్రకారం 11 వేలమంది ఉద్యోగులకు మేలు జరిగిందన్నారు. ప్రభుత్వరంగ ఉద్యోగుల పదవి విరమణ వయసును 60 నుంచి 62కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. కేబినెట్ నిర్ణయంతో ఈరోజు ఉద్యోగుల కల నెరవేరిందన్నారు. అందుకే సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు ఉద్యోగులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ అంశాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించాలని విద్యాసాగర్ కోరారు.

## వైకాపా కుల,కుట్ర రాజకీయాలు తిప్ప కొట్టాలి

అమరావతి,జూన్23: కేబినెట్ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు కీలక వ్యాఖ్యలు చేశారు. క్రిమినల్స్‌ను వైసీపీ వెనకేసుకొస్తూ రాజకీయం చేస్తోందన్నారు. వైసీపీ నేతలు కుల మీటింగ్‌లు పెడుతూ కులాల మధ్య చిచ్చు పెట్టే కుట్రల్ని దీటుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కర్నూలులో ఇటీవల చోటుచేసుకున్న ఘటనను ప్రస్తావించిన సీఎం, గ్రామస్థులే బహిష్కరించిన వ్యక్తులకు వైసీపీ మద్దతుగా నిలవడం విచారకరమని వ్యాఖ్యానించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అనవసర వివాదాల్లోకి లాగేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అలాంటి సందర్భాల్లో కూటమి ఐక్యతను చాటే విధంగా మంత్రులంతా స్పందించాలని సూచించారు. ప్రభుత్వ పనితీరును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలంటే ప్రతి మంత్రి అన్ని శాఖలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై కూడా సీఎం కీలక ప్రకటనలు చేశారు. జొన్నగిరి గ్రామాన్ని 'స్వర్ణ గ్రామం'గా నామకరణం చేయాలని ప్రతిపాదించారు. అలాగే జూలై 3న కడప స్టీల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. కులాల మధ్య చిచ్చుపెట్టే ఆ కుట్రలను దీటుగా తిప్పికొట్టాలని మంత్రులకు ఆయన సూచించారు. మంత్రులు అన్ని శాఖలపైనా అవగాహన పెంచుకోవాలి. తన శాఖ పరిధి కాదని కూర్చోకుండా ప్రతి అంశంపై స్పందించాలి. డీఎస్సీ, వివిధ అంశాలపై వైకాపా చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పిటిషన్స్ కమిటీ కట్టుబడి ఉంది : రఘురామకృష్ణంరాజు

సాక్ష్యం , విశాఖపట్నం.

ప్రజా సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్స్ కమిటీ కట్టుబడి పనిచేస్తోందని కమిటీ చైర్మన్ కె. రఘురామకృష్ణంరాజు తెలిపారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సమర్పించిన 14 పిటిషన్లపై కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కా



రానికి నిర్దిష్ట గడువులు నిర్ణయించినట్లు వెల్లడించారు.

ప్రతి సమస్యకు సంబంధించి ఆయా శాఖల బాధ్యతలు, అమలు విధానాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను కమిటీ దృష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కృషిని ఆయన అభినందించారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, గాజువాకలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై కమిటీ సానుకూలంగా స్పందించిందన్నారు. ముఖ్యంగా 22ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అర్హత కలిగిన ప్రాంతాలను తొలగించే అంశంపై చర్చ జరిగిందని, దీనికి రెండు నుంచి మూడు నెలల్లో పరిష్కారం లభించే అవకాశం ఉందని తెలిపారు. అలాగే గంగవరం పోర్టు, విశాఖ ఉక్కు కర్మాగారానికి సంబంధించిన పలు అంశాలపై కూడా సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులోనూ పిటిషన్స్ కమిటీ ఇదే స్ఫూర్తితో పనిచేస్తుందని రఘురామకృష్ణంరాజు స్పష్టం చేశారు.

## విశాఖ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఈశ్వరరావు

సాక్ష్యం , విశాఖపట్నం

విశాఖ బాడీ బిల్డర్స్ & ఫిట్‌నెస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడిగా జి. ఈశ్వరరావు, కార్యదర్శిగా విజయ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మాజీ సైనికుడిగా సేవలందించిన ఈశ్వరరావు, ఇండియన్ బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ జడ్జిగా కూడా విశేష గుర్తింపు పొందారు. ఆయన అధ్యక్షుడిగా నియమితులవడంపై క్రీడా ప్రముఖులు, సంఘ సభ్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేకంగా




శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈశ్వరరావు మాట్లాడుతూ, బాడీ బిల్డింగ్ క్రీడ తనకు మంచి గుర్తింపును తీసుకువచ్చిందని, అధ్యక్ష పదవి తనపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. యువతలో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులైన బాడీ బిల్డర్లను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడతానని తెలిపారు. విశాఖ జిల్లాను బాడీ బిల్డింగ్ రంగంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, ఫిట్‌నెస్ రంగ ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దక్షిణ తీర రైల్వేలో భద్రతా సన్నద్ధతపై సమగ్ర సమీక్ష

సాక్ష్యం , విశాఖపట్నం.

దక్షిణ తీర రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ జోన్ వ్యాప్తంగా భద్రతా సన్నద్ధతపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన విభాగాధి




పతులు, నాలుగు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు పాల్గొన్నారు. సమీక్షలో రైళ్ల నిర్వహణ, సమయపాలన, భద్రతా ప్రమాణాలు, భద్రతా ఏర్పాట్లు, అలాగే రైల్వే సేవలను మరింత సమర్థవంతంగా, అంతరాయం లేకుండా కొనసాగించేందుకు చేపడుతున్న చర్యలను జనరల్ మేనేజర్ పరిశీలించారు. కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు అత్యున్నత భద్రతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, రైళ్లలో మరియు రైల్వే స్టేషన్లలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని శ్రీ సందీప్ మాథుర్ అధికారులకు సూచించారు. నిరంతర అప్రమత్తత, భద్రతా నిబంధనల కఠిన అమలు, ప్రమాదాల ముందస్తు అంచనా, శాఖల మధ్య సమన్వయం ద్వారా ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించాలని ఆదేశించారు. భారతీయ రైల్వేల్లో భద్రతే అత్యున్నత ప్రాధాన్యత అని పునరుద్ఘాటించిన ఆయన, జోన్ పరిధిలో భద్రత, భద్రతా ఏర్పాట్లు, సమయపాలన, ప్రయాణికుల సేవల విషయంలో అత్యుత్తమ ప్రమాణాలను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

## వడ్డెరలకు క్వారీల్లో 33శాతం వాటా

### ప్రభుత్వం జీవో విడుదల..చేతల ప్రభుత్వం అన్న లోకేశ్

అమరావతి,జూన్23: వడ్డెరలకు క్వారీల్లో 33శాతం వాటా ఇస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. తమది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. 'యువగళం పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూశా. నాటి పాదయాత్ర సమయంలో తమ కులవృత్తిని కొనసాగించేందుకు క్వారీలు కేటాయించాలని వ్డడెర సోదరులు నన్ను కలిశారు. ఆనాడు నేను ఇచ్చిన హామీ మేరకు క్వారీల్లో 33 శాతం వాటాను వ్డడెరలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నం. 126 జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయమే ధ్యేయంగా ముందుకు సాగుతోంది' అని అన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంపైట్ల వ్డడెర సంఘాల నేతలు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## లక్ష ప్లాట్ల పథకానికి పేరు సూచించండి

**లక్ష రూపాయల బహుమతి అందుకోండి**
**క్యూర్ ఏరియాలో లక్ష ప్లాట్ల నిర్మాణం**
**ఎల్ఐజి హౌసింగ్ స్కీం పేరు ఖరారుపై పోటీ**
**ఈనెల 28 వరకు సోషల్ మీడియాలో నిర్వహణ**
**ఉత్తమమైనదిగా ఎంపికైన దానికి రూ.లక్ష బహుమతి**
**హౌసింగ్ బోర్డు వినూత్న ప్రయత్నం**

హైదరాబాద్,జూన్23(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలిసారిగా అల్పాదాయ వర్గాలకు క్యూర్ ఏరియాలో ప్రతిపాదించిన లక్ష ప్లాట్ల నిర్మాణ పథకానికి పేరు ఖరారునకు హౌసింగ్ బోర్డు వినూత్న ప్రయత్నం చేపట్టింది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకానికి మంచి పేరును నేరుగా ప్రజల నుంచే స్వీకరించాలని హౌసింగ్ బోర్డు నిర్ణయించింది. ప్రజల నుంచి వచ్చిన పేర్లలో ఉత్తమమైనదిగా ఎంపికైన పేరును సూచించిన వారికి ఒక లక్ష రూపాయల బహుమతిని అందచేస్తామని, సోషల్ మీడియా వేదికగా ఈ అంశంలో బహిరంగ పోటీని నిర్వహిస్తున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వి.పి.గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. క్యూర్ పరిధిలో అల్పాదాయ వర్గాల ప్రజల కోసం ప్రత్యేకంగా లక్ష ఇండ్లను నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంతర్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఎటువంటి వివాదాలు లేకుండా, అందుబాటులోని ధరల్లో వివిధ వర్గాల ప్రజల సొంత ఇంటి కలలను నెరవేర్చడంలో హౌసింగ్ బోర్డుకు మంచి పేరు ఉంది. అంతే కాకుండా బోర్డు ఆధ్వర్యంలో చేపట్టి ప్రాజెక్టులకు ప్రజల నుంచి ఆదరణ తో పాటు డిమాండ్ కూడా ఉన్నదని ఆయన గుర్తు చేశారు. నేపథ్యంలో సుదీర్ఘం కాలం తరువాత చేపడుతున్న ప్రాజెక్టులో ప్రజలను కూడా భాగస్వామ్యులను చేయాలన్న ఆలోచనతో, ప్రజల నుంచి అందే సూచనల తోనే ఈ పథకానికి పేరును కూడా ఖరారు చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 28 వరకు సోషల్ మీడియాలో ఇందుకు సంబంధించిన పోటీని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు సూచించిన పేర్లలో ఉత్తమమైనదిగా ఎంపికైన దానికి లక్ష రూపాయలను బహుమతిగా ఇస్తామన్నారు. క్యూర్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎల్ ఐజి ఎ÷–లాట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని, ఇందుకు అవసరమైన భూములను ఇప్పటికే గుర్తించామని వివరించారు. ఇందుకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, లాటరీ పద్ధతిలో ఇండ్లను కేటాయిస్తామని, పూర్తి విధివిధానాలను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.

## అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

**నిర్లక్ష్యపు కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలి**
**రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జే అరుణశ్రీ**

రామగుండం,జూన్23(సాక్ష్యం): అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలనీ, పనుల్లో జాప్యం, నిర్లక్ష్యం చేసే కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జే అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలోని వివిధ పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పనుల నాణ్యత విషయంలో రాజీపడేది లేదన్నారు. క్షేత్ర స్థాయిలో పని పూర్తయిన తర్వాత సైట్ క్లియర్ చేసి రాకపోకలకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చే అవకాశం లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని అన్నారు. తగిన కారణం లేకుండా పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో నగర పాలక సంస్థ ఏఈ తేజస్విని, అన్వేష్, టెక్నికల్ ఆఫీసర్ సౌమ్య, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## చెంగల్పట్టు కోర్టులో భర్త కోసం వెతుకుతున్న భార్య కథ

చెన్నై,జూన్23(సాక్ష్యం): తమిళనాడు అసెంబ్లీ సమావేశాలు వాడీవేడీగా జరిగాయి. హిందీ వివాదం, నీట్, కరూర్ తొక్కిసలాట ఘటన, రైతుల నిరసన అంశాలను మంగళవారం సీఎం విజయ్ ప్రస్తావించారు. ప్రతిపక్ష పార్టీలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, వారి ఉచ్చులో రైతులు పడదని తెలిపాడు. అలానే కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అర్థం చేసుకొని, మద్దతు ఇవ్వాలని రైతులను సీఎం కోరారు. విజయం చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్ష నేతగా ఉదయనిధి స్టాలిన్ స్పందించాడు. తమిళనాడులో టీవీకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజకీయాలు కొత్త మలుపు తీసుకున్నాయి. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి విజయ్ చేసిన ప్రసంగానికి ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ కౌంటర్ ఇస్తూ వ్యక్తిగత విమర్శలకు దిగారు. సీఎం విజయ్–సంగీత విడాకుల అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించారు. చెంగల్పట్టు కోర్టులో భర్త కోసం భార్య వెతుకుతున్న కథ రాష్ట్రానికి తెలుసని ఉదయనిధి స్థాలిన్ పేర్కొన్నారు. ప్రతిపక్షాలు రెచ్చగొట్టడం వల్లే రైతులు నిరసన తెలుపుతున్నారని విజయ్ పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపాడు. చిన్న స్టోరీ చెప్తానంటూ విజయ్ చేసిన వ్యాఖ్యలు రైతుల గౌరవానికి భంగం కలిగించేవిగా ఉన్నాయని ఉదయ్ నిధి స్టాలిన్ పేర్కొన్నాడు. చెంగల్పట్టు కోర్టులో భర్త కోసం భార్య వెతికే కథ మాత్రమే తమిళనాడు ప్రజలకు తెలుసంటూ సీఎం విజయ్ పై ఉదయనిధి వ్యక్తిగత విమర్శలు చేశారు. విజయ్ నుంచి విడాకులు కావాలని ఆయన భార్య సంగీత ఫిబ్రవరి 24న చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఆగస్టు 7న తదుపరి విచారణ జరగనుంది.

## వరుస తనిఖీలు చేసినా కానరాని మార్పులు

**రెస్టారెంట్లలో అదే అపరిశుభ్రత..**
**ఫ్రీజర్లలో కాలం చెల్లిన పదార్థాలు**

హైదరాబాద్,జూన్23(సాక్ష్యం): హైదరాబాద్ పరిధిలోని రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న రెండు ప్రముఖ రెస్టారెంట్లలో నిబంధనల ఉల్లంఘనలను, తీవ్రమైన లోపాలను గుర్తించి నోటీసులు జారీ చేశారు. పుప్పాలగూడలోని కంచి కేఫ్‌లో నిర్వహించిన తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. కిచెన్, స్టోర్ రూమ్ మధ్య ఓపెన్ డస్ట్‌బిన్లు ఉండటంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్వాసన వస్తూ, ఈగలు ముసురుతున్నాయి. స్టోర్ రూమ్ సీలింగ్‌పై దుమ్ము పేరుకుపోగా.. గ్రైండింగ్, కూరగాయలు కట్ చేసే ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండి అపరిశుభ్రంగా మారింది. అంతేకాకుండా, వంటకు ఉపయోగించే కాలీఫ్లవర్‌పై ఫంగస్ పెరిగినట్లు అధికారులు గుర్తించారు. డ్రెయిన్ల వద్ద దుర్వాసన రావడం, ఫ్రిజ్‌లలో నిల్వ చేసిన పిండిపై ఎలాంటి లేబులింగ్ లేకపోవడం గమనించారు. వంటగది, స్టోర్ రూమ్‌లలో ఈగలు, బొద్దింకలు తిరుగుతుండటంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి తోడు మెడికల్ ఫిట్‌నెస్, పెస్ట్ కంట్రోల్, వాటర్ టెస్టింగ్, ప్యాకేజింగ్ మెటీరియల్ టెస్టింగ్‌కు సంబంధించిన ఎలాంటి రికార్డులు రెస్టారెంట్ యాజమాన్యం వద్ద అందుబాటులో లేవు. దీంతో ఫుడ్ లేబులింగ్, హౌస్‌కీపింగ్ వెంటనే మెరుగుపరచాలని ఆదేశిస్తూ అధికారులు నోటీసులు ఇచ్చారు. నల్లగండ్లలోని కోడికూర చిట్టిగారే రెస్టారెంట్‌లోనూ తనిఖీలు కొనసాగాయి. ఇక్కడ నిల్వ ఉంచిన చికెన్, డెజర్ట్స్‌పై ఎలాంటి లేబుల్స్ లేవని అధికారులు గుర్తించారు. ఆ లేబుల్స్ లేని ఆహార పదార్థాలను అక్కడికక్కడే పారవేయించారు. గ్రైండింగ్ ఏరియా సీలింగ్‌పై దుమ్ము పేరుకుపోవడంతో పాటు కిచెన్ సీలింగ్ అంతా పూర్తిగా జిడ్డుగా మారినట్లు కనుగొన్నారు. ఆ జిడ్డును వెంటనే శుభ్రం చేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ రెస్టారెంట్‌లోనూ ఉద్యోగుల మెడికల్ ఫిట్‌నెస్, ప్యాకేజింగ్ మెటీరియల్ టెస్టింగ్ రికార్డులు లేకపోవడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు తీవ్రంగా పరిగణించి నోటీసులు జారీ చేశారు.

# హిందీ మనకు అసవరం లేదు

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందీ భాషనూ వ్యతిరేకించారు. తమిళం, ఇంగ్లీష్‌లతో కూడిన ద్విభాషా విధానానికే తాము కట్టుబడి ఉంటామన్నారు. నీట్ వల్ల సామాజిక అసమానతలు పెరుగు తున్నాయని సీఎం విజయ్ చెప్పుకొచ్చారు. విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి తెస్తున్న ఈ పరీక్షను రద్దుచేసి, ఇంటర్ మార్కుల ఆధారంగా వైద్య సీట్లను కేటాయించాలని తమిళనాడు చాలా కాలంగా



కోరుతోందని ఆయన గుర్తుచేశారు. హిందీ భాషపైనా స్పందిస్తూ.. తమిళం రాష్ట్ర భాషగా, ఇంగ్లీష్ అంతర్జాతీయ భాషగా సరిపోతాయని తన వైఖరిని స్పష్టం చేశారు. మూడో భాషను బలవంతంగా రుద్దాల్సిన అవసరంలేదని, రెండు భాషల విధానమే కొనసాగుతుందని తేల్చి చెప్పారు. తమ పార్టీని విమర్శించే వారికి ఈ సందర్భంగా గట్టిగా సమాధాన మిచ్చారు సీఎం విజయ్. ప్రజల మద్దతుతోనే తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధికారంలోకి వచ్చిందన్న ఆయన.. దీని వెనుక ఎన్నో కుట్రలు, సవాళ్లను ఎదుర్కొ న్నామన్నారు. 'జనం గుండెల్లో స్థానం సంపాదించడం అంత సులువు కాదు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే ఇక్కడకు వచ్చాం.

అయినప్పటికీ కొందరు 'నటుడి పార్టీ' అనే విమర్శలు గుప్పిస్తున్నారు. వాటన్నింటినీ మేం పట్టించుకోం. మా రాజకీయాలు పారదర్శకంగా ఉంటాయని విజయ్ చెప్పుకొచ్చారు. అలాగే కుటుంబ రాజకీయాలపై ఆయన మాట్లాడుతూ.. 'మా రాజకీయాలు ఒక్క కుటుంబం కోసమే కాదు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం మాదే. అదే మా పాలన.. అదే మా లక్ష్యం' అని స్పష్టం చేశారు. ఎన్నో సవాళ్లను దాటి తాము అధికారంలోకి వచ్చామని, నటుడి పార్టీ అని తమను ఎంతోమంది ఎగతాళి చేశారని గుర్తుచేసుకున్నారు. మాకు ఈ అధికారం అంత సులువుగా వచ్చింది కాదు. తమిళనాడు ప్రజల హృదయాలను గెలుచుకునేందుకు నేను, నా పార్టీ ఎన్నో కుట్రలు, సవాళ్లను అధిగమించాల్సి వచ్చింది. మాది యాక్టర్ పార్టీ అని, నేను సినిమా షూటింగ్ నుంచి నేరుగా సీఎం కుర్చీలో కూర్చున్నానని చాలా మంది గేలి చేశారు. అలాంటి విమర్శలు నేను పట్టించుకోను. సాధారణంగా చాలా మంది రాజకీయ పార్టీ పెట్టి ప్రజల్లోకి వెళ్తారు. కానీ, నేను ప్రజల్లోకి వెళ్లిన తర్వాత పార్టీ పెట్టి ఎన్నికల్లో పోటీ చేశా. నాపై నమ్మకం ఉంచి ప్రజలు గెలిపించారని విజయ్ అన్నారు. తమిళనాడులో ద్విభాషా విధానానికే తాము కట్టుబడి ఉన్నట్లు సీఎం పునరుద్ఘాటించారు. హిందీ భాషను రుద్దేందుకు కేంద్రం చేస్తోన్న ప్రయత్నాలను తాము ఎప్పటికీ అంగీకరించబోమన్నారు. ప్రసంగంలో భాగంగా ఎన్నికల ప్రచార సమయంలో చోటుచేసుకున్న కరూర్ తొక్కిసలాట ఘటనను విజయ్ ప్రస్తావించారు. 41 మంది ప్రాణాలు కోల్పోయిన ఆ విషాద ఘటన నన్ను ఎంత వేదనకు గురిచేసిందో మాటల్లో చెప్పలేను. ఆ బాధ నన్ను ఎన్నటికీ వదలదు. ఆ ఘటన విషయం లోనూ మాపైనే నిందలేశారు. ఇది అత్యంత దారుణం. రాజకీయాలు ఇంత క్రూరంగా ఉంటాయా అని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారసత్వ రాజకీయాల గురించి స్పందిస్తూ డీఎంకేపై విజయ్ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. డీఎంకేను ఉద్దేశిస్తూ కేవలం ఒక కుటుంబానికే ప్రాధాన్యమివ్వడం మా రాజకీయ విధానం కాదు. తమిళనాడులోని ప్రతి కుటుంబానికి మా సేవలందిస్తాం. అదే మా రాజకీయం. అదే మా పాలనా విధానమని విజయ్ పేర్కొన్నారు.

# పేదల ఇళ్లు లాక్కోవడం దుర్మార్గం



మొదటిపేజీ తరువాయి..


హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారని అన్నారు. మరి ఖమ్మం జర్నలిస్టులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. ఖమ్మం జర్నలిస్టులకు ఎందుకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదని నిలదీశారు. ఖమ్మంలో పేదల ఇళ్లు లాక్కుంటే చూస్తూ ఊరుకోమని.. ఎంతటి పోరాటానికైనా వెనుకాడేది లేదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి తనకు హిట్లర్ ఆదర్శమని చెప్పి హైడ్రా పెట్టారని ఎద్దేవా చేశారు. ఆయనకు కళ్లు నెత్తికెక్కాయని.. అహంకారాన్ని ప్రదర్శించే వాళ్లే హిట్లర్‌ని ఆదర్శంగా తీసుకుంటారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి పాలనంత బ్లాక్‌మెయిల్ పాలన అయిపోయిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి పాలనలో కనీసం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని దుస్థితి ఉందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చిందని మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో సింగరేణి పూర్తిగా నిర్వీర్యం అవుతోందని, 137 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా ప్రస్తుతం అత్యంత దయనీయ స్థితికి చేరుకుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగూడెం పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. ఓపెన్ కాస్ట్ ఓబీ టెండర్లలో భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని మండిపడ్డారు. సైట్ విజిట్ పేరుతో సరికొత్త నాటకానికి తెరలేపి, ఓబీ టెండర్లలో పెద్ద ఎత్తున గోల్‌మాల్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంలో ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క పాత్ర అత్యంత కీలకమని, ఆయన పర్యవేక్షణలోనే ఈ అక్రమాలు సాగాయని హరీశ్ రావు స్పష్టం చేశారు. ప్రస్తుతం సింగరేణిలో సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైపోవడంపై తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోందని హరీశ్ రావు పేర్కొన్నారు. అంత పెద్ద మొత్తంలో మాయమైన బొగ్గు ఎక్కడ ఉందో యాజమాన్యం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దాదాపు రూ.1600 కోట్ల విలువైన బొగ్గును మాయం చేసి, దానికి పన్నులు ఎలా చెల్లించారో లెక్కలు తేలాల్సి ఉందన్నారు. అసలు తవ్వని బొగ్గుకు పన్నులు కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఏ ప్రాతిపదికన డీఎంఎఫ్‌టీ నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఒకప్పుడు లాభాల బాటలో పయనిస్తూ, కార్మికులకు అండగా నిలిచిన సింగరేణిని.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాల గనిగా మార్చేసిందని హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. ఈ అక్రమాల వెనుక అధికార పక్షానికి చెందిన పెద్దల హస్తం ఉందన్న ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువులకు చెందిన శోధ కంపెనీ సైతం ఈ ఓబీ అక్రమాల్లో భాగస్వామిగా మారిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. సంస్థను లాభాల బాటలో నడిపించాల్సింది పోయి, సింగరేణి థర్మల్ ప్రాజెక్టును కూడా క్రమంగా నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో విత్తన మేళా

**ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన మంత్రులు**
**విత్తనాలు, ఎరువుల సద్వినయోగం చేసుకోవాలని సూచన**
**పలు జిల్లాల నుంచి పాల్గొన్న ఎమ్మెల్యేలు**

హైదరాబాద్,జూన్23(సాక్ష్యం): రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో విత్తన మేళాల ప్రారంభం అయ్యింది. రైతులకు నాణ్యమైన, ధ్రువీకరించిన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహిస్తున్న విత్తన మేళాలను రైతు నేస్తం' కార్యక్రమం ద్వారా మంగళవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆన్‌లైన్ ద్వారా అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, అంతర్జాతీయ, దేశీయ మార్కెట్లలో అధిక డిమాండ్ ఉన్న సన్నరకం వరి సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులతో విస్తృతంగా చర్చించిన అనంతరం ఎంపిక చేసిన ఏడు సన్న వరి రకాలకు ప్రోత్సాహకంగా బోనస్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరి విత్తనాలతో పాటు పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల వంటి ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను కూడా రైతులకు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. రైతులు తమ ప్రాంత పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా ఈ మేళాలు ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రంలోని రైతు వేదికల్లో నిర్వహించే ఈ విత్తన మేళాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాల విక్రయంతో పాటు వాటి సాగు పద్ధతులు, పంట యాజమాన్యం, అధిక దిగుబడుల సాధనకు సంబంధించిన సాంకేతిక సూచనలను కూడా అందించనున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, అనుబంధ శాఖల సిబ్బంది, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రైతులకు ప్రత్యక్షంగా మార్గనిర్దేశర చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ మేళాల కోసం 1,24,649 క్వింటాళ్ల వరి విత్తనాలు, 6,913 క్వింటాళ్ల పప్పుధాన్యాల విత్తనాలు, 11,815 క్వింటాళ్ల నూనెగింజల విత్తనాలు, 1,339




క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు సిద్ధం చేశారు. అదనంగా నానో యూరియా, నానో డి.ఏ.పీ. ఎరువులను కూడా రైతుల అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉంచారు. కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ , 'నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు ఆన్‌లైన్ ద్వారా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. కార్యక్రమం ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహించబడు కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయడంతో పాటు శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని మంత్రులు పిలుపునిచ్చారు.

## ఎటిఎం క్యాష్ వ్యాన్ డ్రైవర్ పరార్

**17 లక్షల నగదుతో ఉడాయింపు**

హైదరాబాద్,జూన్23(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలోని పాతబస్తీలో మంగళవారం భారీ చోరీ కలకలం రేపింది. ఓ ఏటీఎం క్యాష్ వ్యాన్ డ్రైవర్.. రూ.17 లక్షల నగదును అపహరించి పరారయ్యాడు. పక్కా ప్రణాళికతోనే ఈ దొంగతనం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నగదును దొంగిలించిన అనంతరం సదరు డ్రైవర్, ముందుగానే అక్కడ సిద్ధంగా ఏర్పాటు చేసుకున్న బైక్‌పై ఎక్కి క్షణాల్లో మాయమయ్యాడు.పగటిపూట రద్దీగా ఉండే పాతబస్తీ ప్రాంతంలో ఈ తరహా భారీ చోరీ జరగడం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

ఈ చోరీకి పాల్పడిన నిందితుడిని పట్టుకునేందుకు చార్మినార్ పోలీసులు రంగంలోకి దిగారు. ఘటనా స్థలంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను సేకరించి, వాటి ఆధారంగా నిందితుడి కదలికలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. డ్రైవర్ కదలికలు, బైక్ వెళ్లిన దారి, ఘటనకు ముందు, తర్వాత అతడి ఫోన్స్ కాల్స్ పై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ భారీ స్కామ్‌లో డ్రైవర్‌కు బయటి వ్యక్తులు ఎవరైనా సహకరించారా అనే కోణంలో కూడా పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.

## ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ

మొదటిపేజీ తరువాయి..

నియమించినట్లు తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బీఎల్‌వోల పనితీరును పర్యవేక్షించేందుకు నలుగురు బీఎల్‌వో సూపర్‌వైజర్లను నియమించినట్లు పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ మేరకు జూన్ 25 నుండి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారమ్‌లను సక్రమంగా నింపేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నట్లు చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల సవరణలు, చిరునామా మార్పులు, కుటుంబ సభ్యుల వివరాల ధృవీకరణ వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మండలంలోని గూడూరు, జైనపల్లి, కొండమడుగు, జియ్యాపల్లి, మహాదేవ్‌పూర్, రాయరావుపేట, నేమారుగొమ్ముల, వెంకిర్యాల, రుద్రవెల్లి, రాఘవాపురం, బ్రాహ్మణపల్లి, భట్టుగూడెం, బీబీనగర్‌తో పాటు వివిధ గ్రామాల్లో ఈ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమకు సంబంధించిన బీఎల్‌వోలను సంప్రదించి ఓటరు జాబితాలో అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మూతపడ్డ రామగుండం థర్మల్ ప్లాంట్ సందర్శన

రామగుండం,జూన్ 23(సాక్ష్యం): రామగుండంలో మూతపడిన 62.5మెగావాట్ల బీ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని తెలంగాణ ఇంధన శాఖ ప్రత్యేక కార్యదర్శి నవీన్ మిట్టల్ సందర్శించారు. రాష్ట్ర జెన్కో సీఎండీ ఎస్ హరీశ్, థర్మల్ అండ్ ప్రాజెక్టు డైరెక్టర్ రాజశేఖర్రెడ్డితో కలిసి ప్లాంటును సందర్శనతో యంత్రాలను మంగళవారం పరిశీలించారు. పనికి వచ్చే యంత్రాల జాబితాను తయారు చేయాలని సూచించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమీక్ష సమావేశంలో ఈ ప్లాంటు స్థానంలో కొత్తగా చేపట్టనున్న 800మెగావాట్ల ప్లాంటు నిర్మాణంకు కావాల్సిన వనరులపై ఇంజనీర్లతో సమీక్ష చేశారు. పాత ప్లాంటుకు చెందిన భూమి, కొత్త ఎ÷–లాంటు నిర్మాణంకు ఇంకాను ఏ మేరకు ప్రభుత్వ, ప్రవేటు స్థల సేకరణ అంశాలు, కొత్త ఎ÷–లాంటుకు చెందిన డీపీఆర్పై చర్చించారు. అలాగే ఎ÷–లాంటు మెటీరియల్ను వెస్ట్ చేయకుండా ఇతర జెన్కో పవర్ ప్లాంటులకు తరలించాలని సూచించారు. అనంతరం ఎన్టీపీసీ థర్మల్ పవర్ స్టేషన్ను ప్రత్యేక కార్యదర్శి సందర్శించారు. విద్యుదుత్పత్తి నమోదు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యదర్శిని రామగుండం నగరపాలక డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్మిక సంఘాల నాయకులు కలిసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కోసం 800మెగావాట్ల విద్యుత్ కేంద్రం నిర్మాణ పనులను వేగంతం చేయాలని విన్నపించారు. ఇక్కడ బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఇన్చార్జి ఎస్ఐ శంకరయ్య, ఆపరేషన్ అండ్ మెయింటెన్సీ డీఈ కే శ్రీనివాసరావు, స్టోర్స్ డీఈ టీ కృష్ణమూర్తి, కార్మికులతో కార్మిక సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

## రామగుండం అభివృద్ధికి సహకరించండి

**ప్రిన్సిపల్ సెక్రటరీకి రామగుండం మేయర్ వినతి**

హైదరాబాద్,జూన్23(సాక్ష్యం): రామగుండం నగర అభివృద్ధికి సహకరించాలని పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ టీ.కే.శ్రీదేవిని నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ని ఒక హోటల్లో మున్సిపల్ చైర్మన్, కార్పొరేషన్ మేయర్లకు మంగళవారం నిర్వహించిన ఓరియంటేషన్ కు రామగుండం మేయర్ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా పురపాలక శాఖ సెక్రెటరీని కలిసి నగరంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించినట్లు తెలిపారు.

ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణలో రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో బయో మైనింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సహకరించాలనీ, అలాగే పనికి రావనుకున్న వాటి నుంచి కూడా అద్భుతాలు సృష్టించే వస్తువుల తయారీ వేస్ట్ టు వండర్ యూనిట్లు స్వశక్తి మహిళల ద్వారా స్థాపించడానికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందించాలని కోరినట్లు తెలిపారు. మెరుగైన సేవలందించడానికి జనాభాకు తగినట్టుగా పారిశుధ్య సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన నియమించాలని కోరగా ఆమె సానుకూలంగా స్పందించారని మేయర్ తెలిపారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్ఐ

హైదరాబాద్,జూన్23(సాక్ష్యం): నగరంలోని గాంధీనగర్ ఎస్సై వి నరసింహులు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. మంగళవారం సాయంత్రం బాధితుడు నుంచి రూ.50 వేలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. ఒక కేసులో స్టేషన్ బెయిల్ ఇచ్చి భవిష్యత్‌లో తనపై ఎలాంటి వేధింపులకు గురి చేయవద్దని కోరుతూ ఓ వ్యక్తి ఎస్సైను సంప్రదించగా రూ. లక్ష డిమాండ్ చేశాడు. దీంతో సదరు వ్యక్తి హైదరాబాద్ సిటీ రేంజ్ 1 ఏసీబీని ఆశ్రయించడంతో మంగళవారం సాయంత్రం మొదటి విడుతగా రూ.50 వేలు తీసుకుంటూ పట్టుబడ్డాడు. అతడిపై కేసు నమోదు చేసి తీసుకున్న నగదును స్వాధీనం చేసుకుని నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.

## భూసర్వేకు రైతులు సహకరించాలి

కరీంగనర్,జూన్ 23(సాక్ష్యం): గ్రామంలో చేపట్టే భూసర్వేకు రైతులు సహకరించాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. బీర్పూర్ మండలంలోని కొమన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని డొంకేశ్వరం గ్రామంలో భూభారతి భూ రీసర్వే చేపట్టడం కోసం మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత భూ సర్వేపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో గ్రామానికి చుట్టు హద్దులు ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రతీ రైతుకు చెందిన భూమిని సర్వేయర్ల ద్వారా కొల్వనున్నామని, దీనికి రైతులందరూ సహకరించాలని కోరారు. గ్రామంలో ఏ రైతుకు చెందిన భూములు ఎప్పుడు కొలుస్తారో సమాచారం ఇస్తారని, అప్పుడు ఆ రైతులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాని అన్నారు. రైతులకు ఏమైన సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## నీతి నిజాయితీకి మారుపేరు రాజారపు ప్రతాప్



**పెద్ద పెండ్యాల, జూన్ 23:** నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచి పేద ప్రజల్లో అనేక సేవలు అందించి చిరస్థాయిగా నిలిచిన ఏకైక రాజకీయ వ్యక్తి రాజారపు ప్రతాప్ అని ఆయన సేవలు చిరస్మరణీయమని సీనియర్ జర్నలిస్టు , తెలంగాణ రాష్ట్ర పద్మశాన సంఘం మీడియా ఇన్చార్జి చింతకింది కృష్ణమూర్తి పద్మశాలి అన్నారు. మంగళవారం ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో గల ఆర్కే గార్డెన్లో సీనియర్ లీడర్ పేదల పెన్నిధి స్వర్గీయ ప్రతాప్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కృష్ణమూర్తి మాట్లాడుతూ.. నాలుగు దిశాబ్దాల పాటు సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తూ వివిధ రాజకీయాల్లో పనిచేసిన గొప్ప మహనీయుడు రాజారావు ప్రతాప్ అని ఆయన కొనియాడారు రాజారపు ప్రతాప్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొంది మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నేపథ్యంలో బడుగు బలహీన వర్గాలకు దళిత మైనార్టీ వర్గాలకు సేవలు అందించి ప్రజల మనిషిగా గుర్తింపు పొందారని అన్నారు. ప్రతాప్ ఆశయ సాధన కోసం సభ్యులతో పాటు మేము రాజకీయాలలో కచ్చితంగా ముందుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకుడు చిలువేర్ శంకర్, పద్మశాలి సీనియర్ జర్నలిస్టులు రవి యాదవ్, శ్రీనివాస్, బిర్రు సతీష్, ప్రతాప్ కుటుంబ సభ్యులు, భార్య, పిల్లలు పాల్గొన్నారు.

## ఖానాపురం పిహెచ్ సిని సందర్శించిన డిఎంఅండ్ హెచ్ఓ



**ఖానాపురం జూన్ 23(సాక్ష్యం న్యూస్ )** ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివ రావు సందర్శించారు. ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రంలో అమలుకుతున్న ఆరోగ్య మహిళా ప్రోగ్రాం పనితీరును పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వైద్య పరీక్షలను పర్యవేక్షించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సబ్ సెంటర్లలో అమలవుతున్నగర్భిణి స్త్రీల నమోదు ,మాతా శిశు సంరక్షణ ,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం,అసంక్రమణ వ్యాధుల కార్యక్రమం టీబీ కేసులు టీబీ ప్రోగ్రాం గురించి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎంఅండ్ హెచ్ ఓ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు పటిష్టంగాఅమలుపరచాలన్నారు. వర్షాకాలం ఆరంభమైనందున సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని కోరారు. ఈనెల28న పల్స్ పోలియో ప్రోగ్రాం ,జూలై 13 న డి వార్మింగ్ డే ప్రోగ్రాం లను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ జ్యోతి ,పల్లె డాక్టర్లు డాక్టర్ కల్పన,డాక్టర్ సునీత,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సయ్యద్ జమీరుద్దీన్,సూపర్వైజర్ దామోదర్ రెడ్డి,నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని, సబిత ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఏఎన్ ఎంలు స్వరూప ,పరోషిణి విజయ రాణి,మోక్ష మేరీ రమాదేవి,జ్యోతి ప్రతిభ, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ తదితరులు పాల్గోన్నారు.

### అశోక ట్రాక్టర్స్ ఓనర్
## యూనియన్ నూతన కమిటి ఎన్నిక



**ఖానాపురం జూన్ 23(సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలోని అశోక ట్రాక్టర్స్ ఓనర్ యూనియన్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ముంజాల సాయిలు,అధ్యక్షుడిగా రాసాల రమేష్ ,ఉపాధ్యక్షుడి గా అంగిరేకుల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా బొంపెల్లి అనిల్ ,కోశాధికారిగా బుర్ర మురళిని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా గోనెలమురళి, ఎండిఖయ్యూం, వడ్లకొండ వెంకన్న, గాదె కుమారస్వామి, గుజ్జ ఎలేందర్, ధారావత్ శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

- ఆక్రమిస్తే కఠిన చర్యలు
- పట్టణంలో సుమారు 12 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమి స్వాధీనం

**మహబూబాబాద్ జిల్లాహో కరస్పాండెంట్ (జూన్ 23)** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అన్నారు,మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్ అనంతరం రోడ్డు, సర్వేనెంబర్ (163) లోనీ సుమారు 12 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని ఆక్రమించిన భూమిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈరోజు ఉదయం స్వాధీనపరచుకోవడం జరిగిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలకు పాల్పడితే రెవెన్యూ యాక్ట్ ప్రభుత్వ నిబంధనలు, ద్వారా సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు,ప్రభుత్వ భూములు, చెరువులు, నాళాలు, పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ రెవెన్యూ, ల్యాండ్ సర్వే, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, తదితర శాఖల నుండి భూముల పరిరక్షణ కోసం కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకున్న కార్యక్రమంలో మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్, పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రజల సమస్యల పరిష్కారమే
## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధ్యేయం

- బీఆర్ఎస్ నాయకులు సాయి జనశేఖర్

**ఉప్పల్, జూన్ 23 (సాక్ష్యం) :** ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసే ప్రజానాయకుడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అని బీఆర్ఎస్ నాయకులు సాయి జనశేఖర్ అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే నాచారం డివిజన్లో పాదయాత్ర చేస్తూ స్థానిక సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాయి జయన్ శేఖర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రతి సమస్యపై వెంటనే స్పందించే నాయకత్వం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిదేనని ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధి అంటే కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా, అన్ని వేళలా ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగస్వామి కావాలని, ఆ లక్షణాలు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలో స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కారానికి చర్యలు చేపట్టడం వల్ల ఆయనపై ప్రజల్లో విశేష ఆదరణ నెలకొందని సాయి జనశేఖర్ తెలిపారు. ఇలాంటి ప్రజానాయకుడు ఉప్పల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉండటం ప్రజల అదృష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని సాయి జన్ శేఖర్ పేర్కొన్నారు.



## గురిజాల రైతు వేదికలో ఘనంగా సీడ్ మేళా ప్రారంభం



**నర్సంపేట, జూన్ 23(సాక్ష్యం న్యూస్) :** ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని గురిజాల రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన సీడ్ మేళా కార్యక్రమాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంయుక్తంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్ కలిగి ప్రభుత్వం సూచించిన ఏడు రకాల వరి విత్తన రకాలకు మాత్రమే బోనస్ ఇవ్వడం జరుగుతుందని, వాటిని మాత్రమే ఈ సీడ్ మేళాలో అధీకృత డీలర్ల ద్వారా అమ్మకాలకు పెట్టడం జరిగిందని తెలిపారు. పంటల ఎంపికలో వర్షపాత పరిస్థితులను పరిగణలోకి తీసుకొని మధ్య కాలిక స్వల్పకాలిక రకాలను పెంచుకోవాలని ఎమ్మెల్యే గారు అన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొంటే పప్పు ధాన్యాలు , జొన్న,నువ్వులు, మరియు కూరగాయలు సాగుకు వంటి ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. యూరియాను సిఫార్సు చేసిన మోతాదులోనే వినియోగించాలని, రెండో దఫా నుంచి నానో యూరియాను తప్పనిసరిగా ఉపయోగించాలని రైతులను కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని తెలిపారు. రైతులు అంతర పంటలు సాగు చేయడంతో పాటు తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను ఎంచుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు ఒకే చోట అన్ని విత్తనాలు అందుబాటులో ఉంచడంలో హర్షం వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలై శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, డీహెచ్‌వో శ్రీనివాస్, ఏడీఏ శ్రీనివాస్, ఉద్యాన శాఖ అధికారి జ్యోతి, వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, సర్పంచ్‌లు గురిజాల చంద్రరావు, చిన్న గురిజాల కమలాకర్, జీజీఆర్‌పల్లి బుస నర్సయ్య, గుంటూరుపల్లి రజిత, వ్యవసాయ విస్తరణాధికారులు అశోక్, సింధు, సంధ్య, త్రివేణి, అబిద్ హుస్సేన్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

### జీహెచ్ఎంసీ ఎన్నికలే లక్ష్యం
## 28న తెలంగాణకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్

- మల్లెల నర్సింగ్ రావు నివాసంలో సమావేశమైన బిజెపి నేతలు



**ఉప్పల్, జూన్ 23 (సాక్ష్యం):** రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలు, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో అధికార సాధనే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ కార్యాచరణకు పదును పెడుతోంది. ఈ నేపథ్యంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఈ నెల 28న తెలంగాణ రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం, బూత్ స్థాయి సమన్వయం తదితర అంశాలపై కీలక సమావేశం నిర్వహించనున్నారు. బూత్ స్థాయి అధ్యక్షులు, బీఎల్ఏ-2లు, డివిజన్ అధ్యక్షులు, జిల్లా పదాధికారులు, రాష్ట్ర నాయకులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్ఠం చేయడంతో పాటు, రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలు, 2028 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలకు జాతీయ అధ్యక్షుడు దిశానిర్దేశం చేయనున్నట్లు బీజేపీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగ్‌రావు తెలిపారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, దేశ ప్రగతికి చేపడుతున్న కార్యక్రమాలపై కూడా సమావేశంలో చర్చించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు భవిష్యత్ కార్యాచరణకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సతీష్, జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, నాయకులు బండారు వెంకట్రావు, దేవసాని బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్పీ



**మహబూబాబాద్ జిల్లా కరస్పాండెంట్ (జూన్.23)** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ సర్కిల్ పరిధిలోని బోడ్లాడ గ్రామంలో నిర్వహించిన "మన ఊరు -- మన బాధ్యత" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ పాల్గొన్నారు. గ్రామాన్ని గంజాయి రహితంగా, నేర రహితంగా, సురక్షితంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామస్థులకు వీడియో ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తూ, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని



వివరించారు. గంజాయి నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, ప్రత్యేకంగా జూూ+జు ఫోర్స్ నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల గురించి వివరించారు. గంజాయి రహిత గ్రామ నిర్మాణంలో ప్రతి గ్రామస్థుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. గ్రామ భద్రతలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, నేరాల నియంత్రణ, నేరస్థుల గుర్తింపు, ప్రజల భద్రతలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. సీసీ కెమెరాల నిఘా ద్వారా గ్రామంలో భద్రత మరింత బలోపేతం అవుతుందని, ప్రతి గ్రామం సీసీ కెమెరాల రక్షణలో ఉండేలా ప్రజలు సహకరించాలని




కోరారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన "ఝిశ్రీశ్రీ శీట ౣతీశీఎఱంవ" (గంజాయి రహిత గ్రామ నిర్మాణానికి ప్రతిజ్ఞ గోడ) వద్ద గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి మరియు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరిస్తామని, గ్రామ భద్రతకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రతిజ్ఞ పత్రంపై సంతకాలు చేశారు. గ్రామ సర్పంచ్, పాలకవర్గం, యువత మరియు గ్రామ ప్రజలు కలిసి "మన ఊరు -- మన బాధ్యత" కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుండటం సంతోషకరమని ఎస్పీ హాపేర్కొన్నారు.



పోలీస్ శాఖ చేపడుతున్న ప్రజా భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాలకు ప్రజలు నిరంతరం సహకరించాలని కోరారు. గంజాయి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొంటూ, గంజాయి సాగు, రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం అందించిన వారికి రూ. 5,000 వరకు నగదు బహుమతి అందజేయబడుతుందని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని పేర్కొంటూ, గంజాయికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా 87126 56999 నంబర్‌కు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు చిరస్మరణీయం

- నాచారంలో బీజేపీ నేతల నివాళి

**ఉప్పల్, జూన్ 23 (సాక్ష్యం):** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక నేత, జాతీయవాది, విద్యావేత్త డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా నాచారంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు, రాగిరి మోహన్ రెడ్డి, పలువురు నాయకులు మాట్లాడుతూ, దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలు, జాతీయవాద భావజాలం, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన అంకితభావం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. "ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు ప్రధానులు, రెండు జెండాలు ఉండవు" అనే సిద్ధాంతంతో జాతీయ సమైక్యత కోసం పోరాడిన మహోన్నత వ్యక్తిగా డాక్టర్ ముఖర్జీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. దేశ ప్రయోజనాల కోసం ఆయన చేసిన త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నవీన్ గౌడ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.






### క్షేత్రపాలకుడికి
## విశేషముగా ఆకు పూజ

**యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్**

యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రో క్తంగా నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.





# నాకౌట్‌లోకి అడుగుపెట్టిన ఫ్రాన్స్

ఫిఫా ప్రపంచకప్‌లో రెండు సార్లు ఛాంపియన్ అయిన ఫ్రాన్స్ మళ్లీ కప్పు కొట్టేందుకు దూసుకెళ్తోంది. స్టార్ ఆటగాడు కిలియన్ ఎంబాపె మరోసారి డబుల్ గోల్స్‌తో మెరవడంతో ఇరాక్‌పై ఈ జట్టు 3–0తో విజయం సాధించింది. ఫలితంగా నాకౌట్‌లోకి అడుగుపెట్టింది. ఫ్రాన్స్ తరఫున ఔస్మనె డెంబెలె మరో గోల్ చేశాడు. అటు 27 ఏళ్ల ఎంబాపెకుఇది 100వ అంతర్జాతీయ మ్యాచ్. వర్షం కారణంగా ఆలస్యంగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఎంబాపె 14, 54వ నిమిషాల వద్ద రెండు గోల్స్ చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ క్రమంలోనే సరికొత్త ఘనత సాధించాడు. మూడోసారి ఫిఫా వరల్డ్‌కప్ ఆడుతున్న ఎంబాపె ఈ టోర్నీలో అత్యధిక గోల్స్ చేసిన రెండో ఆటగాడిగా రికార్డ్ సృష్టించాడు. జర్మనీకి చెందిన మిరస్లావ్ క్లోజ్ (16) రికార్డును సమం చేశాడు. ఫిఫా ప్రపంచ కప్‌లో భాగంగా జరిగిన మరో మ్యాచ్‌లో సెనెగల్‌పై 3–2 తేడాతో నార్వే విజయం సాధించింది. ఫలితంగా నార్వే రౌండ్ ఆఫ్ 32కు దూసుకెళ్లింది. హాలాండ్ తన అద్భుతమైన గోల్స్ పరంపరను 48, 58వ నిమిషాల్లో కొనసాగించి నార్వే గెలిచేలా చేశాడు. హాలాండ్ తన చివరి 12 అంతర్జాతీయ ఆటల్లో 24 గోల్స్ చేశాడు. ప్రతి మ్యాచ్‌లో కనీసం ఒక గోల్ సాధించాడు. మొత్తంగా 52 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 59 గోల్స్ చేశాడు. ఇదిలా ఉండగా, ఫిఫా వరల్డ్‌కప్ చరిత్రలోనే అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా అర్జెంటీనా స్టార్ ప్లేయర్ మెస్సి రికార్డు సృష్టించాడు. ఆస్ట్రియాపై జరిగిన మ్యాచ్‌లో మెస్సి రెండు గోల్స్ చేయడంతో అతడి మొత్తం గోల్స్ సంఖ్య 18కు చేరింది. ఈ టోర్నీలో అర్జెంటీనా తరఫున అయిదు గోల్స్ నమోదైతే అవన్నీ మెస్సి చేసినవే ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో హ్యాట్రిక్‌తో అర్జెంటీనాకు అద్భుత విజయాన్ని అందించిన ఈ దిగ్గజ ఆటగాడు, ఆస్ట్రియాతో రెండో మ్యాచ్‌లో రెండు గోల్స్‌తో రెచ్చిపోయాడు. ఫలితంగా ప్రపంచకప్‌లో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా మిరస్లావ్ క్లోజ్ (16) పేరిట ఉన్న రికార్డును బద్దలుకొట్టాడు. 18 గోల్స్‌తో మెస్సి అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఇప్పటికే గ్రూప్–జెలో వరుసగా రెండు విజయాలతో అర్జెంటీనా నాకౌట్ బెర్తును ఖాయం చేసుకుంది.

## పద్మశ్రీ అవార్డు అందుకున్న రోహిత్ శర్మ

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ దేశ నాలుగో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డును అందుకున్నాడు. మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అవార్డుల పురస్కార కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అత్యున్నత పురస్కారాన్ని హిట్ మ్యాన్ స్వీకరించాడు. ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువు కేంద్ర మంత్రులు, ప్రముఖులు, అవార్డు గ్రహితలు హాజరయ్యారు. రోహిత్ శర్మ కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్యంగా రోహిత్ శర్మ అవార్డు స్వీకరించే క్రమంలో అతని సతీమణి రితికా సజ్దే సంతోషం వ్యక్తం చేస్తూ కనిపించారు. క్రికెట్‌లో దేశానికి అందించిన సేవలు గానూ రోహిత్ శర్మను ఈ అవార్డు వరించింది. క్రీడా అత్యున్నత పురస్కారమైన ఖేల్ రత్న అవార్డును కూడా రోహిత్ శర్మ ఇప్పటికే అందుకున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇటీవల అఫ్గానిస్థాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ మెరుగైన ప్రదర్శన చేశాడు. తొలి మ్యాచ్‌లో విఫలమైనా తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో సత్తా చాటాడు. ఇంగ్లండ్ పర్యటనలో జరిగే వన్డే సిరీస్‌తో రోహిత్ మళ్లీ ఎ ా ్ ై ద ా న ం ల ో ` క ి అడుగుపెట్టనున్నాడు. రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు. ఈ విడతలో మొత్తం 2 పద్మ విభూషణ్, 7 పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కారాలు ప్రదానం చేశారు.సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు అవార్డులు దక్కాయి. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించగా.. ప్రముఖ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు దక్కింది.తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది.





## చరిత్ర సృష్టించిన లియోనెల్ మెస్సీ..

లియోనెల్ మెస్సీ ఫుట్‌బాల్ చరిత్రలో మరో అద్భుత మైలురాయిని అందుకున్నాడు. జూన్ 22, 2026న ఫిఫా వరల్డ్ కప్ 2026 గ్రూప్ జెలో ఆస్ట్రియాతో జరిగిన మ్యాచ్‌లో అర్జెంటీనా కెప్టెన్ రెండు గోల్స్ కొట్టి పురుషుల వరల్డ్ కప్ ఆల్ టైమ్ అత్యధిక గోల్స్ రికార్డును బద్దలు చేశాడు. ఇంతకుముందు జర్మనీ లెజెండ్ మిరోస్లావ్ క్లోజ్ 16 గోల్స్‌తో రికార్డు సృష్టించాడు. మెస్సీ ఈ మ్యాచ్‌లో 17వ గోల్‌తో ఆ రికార్డును సమం చేసి, 18వ గోల్‌తో దాటేశాడు. మ్యాచ్ డల్లాస్‌లోని స్టేడియంలో జరిగింది. మెస్సీ తొలుత పెనాల్టీ కిక్ మిస్ చేశాడు కానీ 38వ నిమిషంలో ఫకుండో మెడినా పాస్‌ను లెఫ్ట్ ఫుట్‌తో అందుకుని అద్భుత గోల్ చేశాడు. ఇది అతని 17వ వరల్డ్ కప్ గోల్. అప్పటికే అల్జీరియాపై హ్యాట్రిక్‌తో 16 గోల్స్ సాధించి క్లోజ్‌ను సమం చేశాడు. ఇన్జ్యూరీ టైమ్‌లో (90o5') మరో గోల్ చేసి రికార్డును తనదిగా చేసుకున్నాడు. అర్జెంటీనా 2-0తో విజయం సాధించి నాకౌట్ స్టేజ్‌కు అర్హత సాధించింది. ఈ విజయంతో మెస్సీ వరల్డ్ కప్‌లో అత్యధిక విజయాలు, అత్యధిక మ్యాచ్‌లు, అత్యధిక నిమిషాలు వంటి ఇతర రికార్డులను కూడా విస్తరించాడు. మెస్సీ ఈ టోర్నమెంట్‌లో ఇప్పటికే 5 గోల్స్ చేశాడు. అతను 6వ వరల్డ్ కప్ ఆడుతున్న మొదటి ఆటగాడు. 38 ఏళ్ల వయసులో కూడా అతని ప్రదర్శన అద్భుతం. ఇంతకుముందు 2022లో వరల్డ్ కప్ గెలిచిన అర్జెంటీనా బ్యాక్ టు బ్యాక్ టైటిల్ కోసం ఆశలు కలిగించింది. మెస్సీ తండ్రి ఆరోగ్య సమస్యలు ఉన్నా, అతను జట్టుకు నాయకత్వం వహించి చరిత్ర సృష్టించాడు. ఇంటర్నేషనల్ గోల్స్‌లో క్రిస్టియానో రోనాల్డో (143) తర్వాత 121 గోల్స్‌తో రెండో స్థానంలో ఉన్నాడు. ఈ సాధనకు ప్రపంచవ్యాప్తంగా అభిమానులు, మాజీ ఆటగాళ్లు అభినందించారు. జ్లాటన్ ఇబ్రాహిమోవిక్, థియెర్రీ హెన్రీ వంటి లెజెండ్స్ మెస్సీ గ్రేట్‌నెస్‌ను ప్రశంసించారు. వికీపీడియా, మెస్సీ ఇప్పుడు 18 గోల్స్‌తో టాప్ స్కోరర్. మహిళల వరల్డ్ కప్ రికార్డు హోల్డర్ మార్టా (17)ను కూడా దాటేశాడు. అర్జెంటీనా గ్రూప్ జెలో 6 పాయింట్లతో టాప్‌లో ఉంది. మెస్సీ చిన్న వయసు నుంచి రికార్డులు బద్దలు చేస్తున్నాడు. 2006లో మొదటి వరల్డ్ కప్ గోల్ చేశాడు. ఇప్పుడు 6 ఎడిషన్లలో ఆడి చరిత్ర సృష్టించాడు. అతని సాంకేతిక నైపుణ్యం, లీడర్‌షిప్, హ్యూమిలిటీ అభిమానులను ఆకర్షిస్తున్నాయి. ఈ రికార్డు ఫుట్‌బాల్ ప్రపంచానికి మెస్సీ అని మరోసారి నిరూపించింది. అర్జెంటీనా జట్టు ఆటగాళ్లు ఎంజో ఫెర్నాండెజ్ వంటి వారు మెస్సీని ఆనందంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ విజయం అర్జెంటీనా ఫుట్‌బాల్ అభిమానులకు పండగ. బ్యూనస్ ఎయిర్స్‌లో సెలబ్రేషన్స్ జరిగాయి. మెస్సీ తన 39వ పుట్టినరోజు సమీపంలో ఈ రికార్డు సాధించడం ప్రత్యేకం. ఫిఫా, అంతర్జాతీయ మీడియా ఈ సాధనను ప్రధాన హైలైట్‌గా ప్రచురించింది. మెస్సీ ఇంకా ఎన్నో రికార్డులు సాధించాలని అభిమానులు ఆశిస్తున్నారు. అతని కెరీర్ ఇంకా కొనసాగుతుందని భావిస్తున్నారు. మొత్తంమీద ఈ ఈవెంట్ ఫుట్‌బాల్ ప్రపంచాన్ని మెస్సీ మాయాజాలంలో ముంచేసింది. అతని అంకితభావం, నైపుణ్యం యువ ఆటగాళ్లకు స్ఫూర్తి. అర్జెంటీనా జట్టు బ్యాక్ టు బ్యాక్ వరల్డ్ కప్ గెలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ చరిత్రాత్మక సాధన ఫుట్‌బాల్ ఫ్యాన్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోతుంది.



## వరల్డ్ నెంబర్ వన్ బౌలర్‌గా శ్రీచరణి

భారత స్పిన్నర్, తెలుగు తేజం శ్రీచరణి చరిత్ర సృష్టించింది. వరల్డ్ నెంబర్ వన్ టీ20 బౌలర్‌గా నిలిచింది. ఈ ఘనతను అందుకున్న తొలి తెలుగు మహిళా క్రికెటర్‌గా శ్రీచరణి గుర్తింపు పొందింది. ఐసీసీ తాజాగా విడుదల చేసిన మహిళల టీ20 ర్యాంకింగ్స్‌లో శ్రీచరణి అగ్రస్థాన్నాన్ని అందుకుంది. ఇంగ్లండ్ స్పిన్నర్ లిన్సే స్మిత్‌ను అధిగమించి ఈ ఫీట్ సాధించింది.ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో మూడు మ్యాచ్‌లు ఆడిన శ్రీచరణి 10 వికెట్లు పడగొట్టింది. గతేడాది జూన్ 28న ఇంగ్లండ్‌తో మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి అడుగుపెట్టిన శ్రీచరణి.. అనతికాలంలోనే వరల్డ్ నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచింది. గతేడాది జరిగిన వన్డే ప్రపంచకప్‌లో శ్రీచరణి 14 వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. భారత సీనియర్ స్పిన్నర్ దీప్తి శర్మ మూడు స్థానాలు దిగజారి 8వ ర్యాంకులో నిలిచింది. పాకిస్థాన్‌పై ఐదు వికెట్ల ఘనత సాధించినా.. దీప్తి శర్మ టాప్–5 ప్లేస్ కోల్పోయింది.ఐసీసీ ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచిన శ్రీచరణిని ఏపీ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. సోషల్ మీడియా వేదికగా శ్రీచరణిపై ప్రశంసల జల్లు కురిపించారు.

గతేడాదే శ్రీచరణితో మాట్లాడానని, క్రికెట్‌లోకి అడుగుపెట్టిన తొలినాళ్లలో తాను ఎదుర్కొన్న సవాళ్ల గురించి ఆమె చెప్పిన విషయాలు ఇంకా గుర్తున్నాయని తెలిపారు. ప్రతిభ, పట్టుదల, కఠోర శ్రమ ఉంటే.. ప్రతిఫలం తప్పక లభిస్తుందని చెప్పడానికి శ్రీచరణి నిదర్శనమన్నారు. యావత్ రాష్ట్రం శ్రీచరణిని చూసి గర్విస్తోందని, మరిన్ని రికార్డులు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

# వరుస ఫెయిల్యూర్స్ ఉన్నా ఫ్లెమింగ్‌కే ఓటు


ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో మోస్ట్ సక్సెస్ ఫుల్ ఫ్రాంచైజీ అయిన చెన్నై సూపర్ కింగ్స్ ఒక బిగ్ డెసిషన్ తీసుకుంది. ఐపీఎల్ 2026 సీజన్ లో ఘోరంగా ఫెయిల్ అయ్యాక కోచింగ్ స్టాఫ్ లో మార్పులు వస్తాయనే రూమర్స్ కు సీఎస్కే మేనేజ్‌మెంట్ ఎండ్ కార్డ్ వేసింది. తాజా రిపోర్ట్ ప్రకారం హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌ను పదవి నుంచి తొలగించే ఆలోచన సీఎస్కేకు లేదు. 2008 నుంచి ఈ ఫ్రాంచైజీతో ప్లేయర్‌గా అసోసియేట్ అయిన ఫ్లెమింగ్, 2009 నుంచి హెడ్ కోచ్‌గా సేవలు అందిస్తున్నాడు. ఐపీఎల్ 2025 లో లాస్ట్ ప్లేస్ లో నిలిచిన చెన్నై, ఐపీఎల్ 2026 లో ఎయిత్ ప్లేస్ కే పరిమితమైంది. దీంతో సోషల్ మీడియాలో "శాక్ ఫ్లెమింగ్" క్యాంపెయిన్స్ నడిచినా మేనేజ్‌మెంట్ మాత్రం అతనిపైనే నమ్మకం ఉంచింది. అతని కాంట్రాక్ట్ ను మరో సీజన్ కోసం ఎక్స్‌టెండ్ చేయనున్నారు. ప్రస్తుతం స్టీఫెన్ ఫ్లెమింగ్ అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ (మీజ) లో చెన్నై సబ్సిడరీ టీమ్ అయిన టెక్సాస్ సూపర్ కింగ్స్ కు హెడ్ కోచ్‌గా వర్క్ చేస్తున్నాడు. ఈ టోర్నీ ముగిసిన వెంటనే సీఎస్కే మేనేజ్‌మెంట్ ఐపీఎల్ 2026 పర్ఫార్మెన్స్ పై ఒక అఫీషియల్ రివ్యూ మీటింగ్ కండక్ట్ చేయనుంది. అక్కడే ఫ్లెమింగ్ కాంట్రాక్ట్ ఎక్స్‌టెన్షన్ పై అఫీషియల్ స్టాంప్ పడనుంది. సీఎస్కే తీసుకున్న ఈ డెసిషన్ వెనుక లెజెండ్ ఎమ్మెస్ ధోనీ ఇన్ఫ్లుయెన్స్ ఇంకా స్ట్రాంగ్ గా ఉందని స్పష్టంగా అర్థమవుతోంది. ధోనీ, ఫ్లెమింగ్ కాంబినేషన్ ఐపీఎల్ హిస్టరీలోనే మోస్ట్ సక్సెస్ ఫుల్ కెప్టెన్–కోచ్ పెయిర్ కావడంతో పాత స్ట్రక్చర్‌నే బ్యాక్ చేయాలని చెన్నై ఫిక్స్ అయింది. కాగా ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి ఖలీల్ అహ్మద్, డేవిడ్ మిల్లర్ ల మార్పిడి (స్వాప్) పై కొన్ని ఎంక్వైరీలు వచ్చినా చెన్నై దాన్ని తిరస్కరించింది.

అలాగే హార్దిక్ పాండ్యా కోసం ఎలాంటి అప్రోచ్ జరగలేదని మేనేజ్‌మెంట్ స్పష్టం చేశాడు. మరోవైపు ఐపీఎల్ 2027 సీజన్ కు ముందే ఒక సంచలన ప్లేయర్ ట్రేడింగ్ ప్రాసెస్ స్టార్ట్ అయింది. లక్నో సూపర్ జాయింట్స్ నుంచి వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మళ్లీ తన పాత ఫ్రాంచైజీ అయిన ఢిల్లీ క్యాపిటల్స్ లోకి వెళ్లడం దాదాపు ఖాయమైంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో లక్నో టీమ్ పంత్‌ను ఏకంగా రూ. 27 కోట్ల రికార్డ్ ప్రైస్ పెట్టి కొనుగోలు చేసింది. ఐపీఎల్ హిస్టరీలోనే ఇది అత్యంత ఖరీదైన బిడ్. కానీ లక్నో మేనేజ్‌మెంట్‌తో లీడర్‌షిప్ రోల్ పై వచ్చిన కొన్ని ఇష్యూస్ వల్ల పంత్ ఇప్పుడు లక్నోను వీడాలని డిసైడ్ అయ్యాడు. ఐపీఎల్ ట్రేడ్ విండో రూల్స్ ప్రకారం సీజన్ ముగిసిన ఒక నెల నుంచి నెక్స్ట్ వేలానికి ఒక వారం ముందు వరకు ఈ ప్లేయర్ల మార్పిడికి ఛాన్స్ ఉంటుంది. ఈ మెగా ట్రేడ్ లో భాగంగా రిషభ్ పంత్ ఢిల్లీ క్యాపిటల్స్ లోకి వస్తుండగా, అతని ప్లేస్ లో చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ లక్నో సూపర్ జాయింట్స్ లోకి వెళ్లనున్నాడు. ఈ స్వాప్ డీల్ కోసం రెండు ఫ్రాంచైజీలు తీవ్రంగా డిస్కస్ చేస్తున్నాయని ఇన్సైడ్ సోర్స్ సమాచారం. అయితే పంత్ తీసుకునే అమౌంట్, కుల్దీప్ కోసం లక్నో చెల్లించే ప్రైస్ మనీకి సంబంధించిన ఫార్మాలిటీస్ ఇంకా పూర్తి కాలేదు. "రిషభ్–కుల్దీప్ స్వాప్ ట్రేడ్ జరుగుతున్న మాట నిజమే. రెండు ఫ్రాంచైజీలు ఇందులో బిజీగా ఉన్నాయి. కానీ ఫైనల్ అమౌంట్, మిగిలిన ఫార్మాలిటీస్ ప్రెజెంట్ బీసీసీఐ, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ అప్రూవల్ కోసం పెండింగ్ లో ఉన్నాయి" అని ఈ డెవలప్‌మెంట్‌తో క్లోజ్ గా ఉన్న ఒక అఫీషియల్ సోర్స్ స్పష్టం చేశాడు. ఈ డీల్ కి గ్రీన్ సిగ్నల్ వస్తే ఐపీఎల్ 2027 లో ఇదే బిగ్గెస్ట్ ట్రేడ్ అవుతుంది.



## తీవ్ర భావోద్వేగానికి గురైన వైభవ్ సూర్యవంశీ

ఇండియా క్రికెట్ హిస్టరీలో సరికొత్త సంచలనం సృష్టిస్తున్న 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ ఇంటర్నేషనల్ కెరీర్ లో బిగ్గెస్ట్ మైలురాయిని అందుకున్నాడు. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు వెళ్లే సీనియర్ టీ20 స్క్వాడ్‌కు అజిత్ అగార్కర్ సెలెక్షన్ కమిటీ వైభవ్‌ను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. జూన్ 26 నుంచి ఐర్లాండ్ సిరీస్ స్టార్ట్ అవ్వబోతుండగా, హోటల్ రూమ్‌లో వైభవ్‌కు టీమిండియా అఫీషియల్ జెర్సీని అందజేశారు. దీనికి సంబంధించిన ఎమోషనల్ వీడియోను బీసీసీఐ తన అఫీషియల్ హ్యాండిల్‌లో షేర్ చేసింది. టీమ్ ప్రసిద్ధ త్రోడౌన్ స్పెషలిస్ట్ రఘు స్వయంగా వైభవ్ రూమ్‌కు వెళ్లి కిట్ బాక్స్ ఇచ్చాడు. రఘును చూడగానే వైభవ్ ఎంతో వినయంగా అతని పాదాలకు నమస్కరించి బ్లెస్సింగ్స్ తీసుకోవడం ఫ్యాన్స్ మనసులను గెలుచుకుంది. జెర్సీని చేతిలోకి తీసుకున్న తర్వాత వైభవ్ సూర్యవంశీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. "నిజంగా ఈ అనుభూతిని చెప్పడానికి మాటలు రావడం లేదు. ఏ కల కోసమైతే నేను ఫస్ట్ డే బ్యాట్ పట్టుకుని ప్రాక్టీస్ కోసం క్రికెట్ గ్రౌండ్‌కు వెళ్లానో, ఆ డ్రీమ్ ఈరోజు నెరవేరింది. నా లైఫ్ లో మోస్ట్ ఇంపార్టెంట్ స్టెప్ కంప్లీట్ అయింది. ఇది ఒక కలలా అనిపిస్తోంది. ఆ బ్లూ టీషర్ట్ పై నా పేరు చూడగానే ముఖంలో నవ్వు ఆపుకోలేకపోయా. కొన్నిసార్లు మనం అస్సలు ఊహించని అద్భుతాలు మన లైఫ్ లో జరుగుతాయి, అవి నిజమైనప్పుడు ఎలా రియాక్ట్ అవ్వాలో కూడా అర్థం కాదు. నా సిట్యుయేషన్ కూడా ప్రెజెంట్ అలాగే ఉంది" అని వైభవ్ ఎమోషనల్ గా చెప్పాడు. ఈ సిరీస్ లో వైభవ్ సూర్యవంశీకి నంబర్ 3 జెర్సీని కేటాయించారు. గతంలో ఇండియా లెజెండ్స్ అయిన హర్భజన్ సింగ్, సురేష్ రైనా లాంటి స్టార్స్ ఈ నంబర్ జెర్సీతోనే మైదానంలో అదరగొట్టారు. ప్రొఫెషనల్ కెరీర్ స్టార్టింగ్ లో నంబర్ 12 జెర్సీ వేసుకున్న వైభవ్, తన తల్లి సలహా మేరకే నంబర్ 3 కి చేంజ్ అయ్యాడు. 12 లో ఉన్న అంకెలను ప్లస్ చేస్తే (1o2) మూడు వస్తుందని, అలాంటప్పుడు డైరెక్ట్‌గా నంబర్ 3 ఎందుకు తీసుకోకూడదు అని అతని తల్లి చెప్పిన మ్యాథ్స్ ఈక్వేషన్ వైభవ్‌కు బాగా లక్ కలిసి వచ్చేలా చేసింది. ఐపీఎల్ లో రికార్డ్ రన్స్ తో ఆరెంజ్ క్యాప్ గెలిచిన ఈ యంగ్ ఓపెనర్, అదే నంబర్ 3 జెర్సీతో ఇండియా సీనియర్ టీమ్ లో సత్తా చాటాలని చూస్తున్నాడు. ఇండియా సీనియర్ టీ20 స్క్వాడ్‌లోకి ఎంట్రీ దక్కినప్పటికీ, ప్లేయింగ్ ఎలెవన్ లో ఓపెనర్‌గా గ్రౌండ్ లోకి దిగడం వైభవ్‌కు అంత ఈజీ కాదు. ఎందుకంటే ఓపెనింగ్ స్లాట్స్ కోసం టీమ్ లో ఆల్రెడీ సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ లాంటి సీనియర్ డ్యాషింగ్ బ్యాటర్లతో భారీ కాంపిటీషన్ ఉంది. ఐర్లాండ్‌తో జరిగే ఫస్ట్ మ్యాచ్ లో మేనేజ్‌మెంట్ వైభవ్‌కు డెబ్యూ క్యాప్ ఇస్తే, సచిన్ టెండూల్కర్ రికార్డును బ్రేక్ చేస్తూ ఇండియా తరఫున ఇంటర్నేషనల్ క్రికెట్ ఆడిన అత్యంత పిన్న వయస్కుడిగా వైభవ్ సూర్యవంశీ సరికొత్త హిస్టరీ క్రియేట్ చేస్తాడు. ఈ వండర్ కిడ్ ఇంటర్నేషనల్ ఎంట్రీ కోసం ఇండియా అంతా చాలా ఈగర్‌గా వెయిట్ చేస్తోందని క్రికెట్ అనలిస్ట్ స్పష్టం చేశాడు.




## ఢిల్లీ క్యాపిటల్స్ లోకి రిషభ్ పంత్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ హిస్టరీలోనే మోస్ట్ సెన్సేషనల్ ప్లేయర్ ట్రేడింగ్ అఫీషియల్ గా కన్ఫర్మ్ అయింది. లక్నో సూపర్ జాయింట్స్ మాజీ కెప్టెన్ రిషభ్ పంత్ మళ్లీ తన పాత ఫ్రాంచైజీ అయిన ఢిల్లీ క్యాపిటల్స్ లోకి రీ–ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ క్రేజీ ట్రేడ్‌కు ఐపీఎల్ గవర్నింగ్ బాడీ జూన్ 23 మంగళవారం అఫీషియల్ మీడియా స్టేట్‌మెంట్ ద్వారా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. "లక్నో సూపర్ జాయింట్స్ మాజీ కెప్టెన్ రిషభ్ పంత్ తిరిగి ఢిల్లీ క్యాపిటల్స్ లోకి వస్తున్నాడు, అతని ప్లేస్ లో చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ లక్నో సూపర్ జాయింట్స్ లో జాయిన్ కానున్నాడు" అని ఐపీఎల్ మేనేజ్మెంట్ తెలిపింది. ఈ మెగా డీల్ ఐపీఎల్ సర్కిల్స్ లో ఒక బిగ్గెస్ట్ ఎన్‌కౌంటర్‌గా మారింది. ఈ ట్రేడింగ్ లో రిషభ్ పంత్‌కు భారీగా శాలరీ కట్ (పే కట్) అయింది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో లక్నో సూపర్ జాయింట్స్ రికార్డ్ స్థాయిలో రూ. 27 కోట్లు పెట్టి పంత్‌ను కొనుగోలు చేసింది. ఐపీఎల్ హిస్టరీలోనే అత్యంత కాస్ట్‌లీ ప్లేయర్‌గా నిలిచిన పంత్, ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ లోకి రావడం కోసం ఏకంగా రూ. 12 కోట్లు వదులుకున్నాడు. కేవలం రూ. 15 కోట్ల రివైజ్డ్ ప్రైస్ తోనే పంత్ ఢిల్లీ జెర్సీ వేసుకోబోతున్నాడు. మరోవైపు కుల్దీప్ యాదవ్ తన ప్రెజెంట్ శాలరీ అయిన రూ. 13.50 కోట్ల సేమ్ ఫీజ్‌తోనే లక్నో సూపర్ జాయింట్స్ లోకి వెళ్తున్నాడు. పంత్ శాలరీ గ్రాఫ్ ఈ రేంజ్ లో పడిపోవడం క్రికెట్ ఫ్యాన్స్ ను బాగా షాక్ కు గురిచేసింది. గత రెండు సీజన్లుగా ఐపీఎల్ లో రిషభ్ పంత్ పర్ఫార్మెన్స్ అస్సలు బాలేదు. లక్నో సూపర్ జాయింట్స్ రూ. 27 కోట్లు పెట్టినా పంత్ ఆ రేంజ్ ఇంపాక్ట్ చూపించలేకపోయాడు. లాస్ట్ రెండు సీజన్లలో కలిపి 28 ఇన్నింగ్స్ ఆడిన పంత్, కేవలం మూడు సార్లు మాత్రమే యాభై కంటే ఎక్కువ రన్స్ స్కోర్ చేయగలిగాడు. ఇందులో ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్ 2025 లో 24.45 యావరేజ్, 133.16 స్ట్రైక్ రేట్‌తో కేవలం 269 రన్స్ మాత్రమే చేశాడు. 2026 సీజన్ లో కూడా పరిస్థితి పెద్దగా మారలేదు. 28.36 యావరేజ్, 138.05 స్ట్రైక్ రేట్‌తో 312 రన్స్ మాత్రమే స్కోర్ చేశాడు. బ్యాటింగ్ లోనే కాకుండా కెప్టెన్సీ లోనూ ఘోరంగా ఫెయిల్ అయ్యాడు. ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన వెంటనే లక్నో కెప్టెన్సీ నుంచి పంత్ తప్పుకున్నాడు. అయితే మేనేజ్‌మెంట్‌తో వచ్చిన గొడవల వల్లే అతన్ని కెప్టెన్సీ నుంచి సాక్ చేశారనే టాక్ కూడా గట్టిగా నడిచింది. పంత్ బ్యాడ్ ఫామ్ వల్లే లక్నో అతన్ని వదిలించుకోవాలని చూసింది. కరెక్ట్ టైమ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తమ పాత మ్యాచ్ విన్నర్ ను వెనక్కి తీసుకోవడానికి ఇంట్రెస్ట్ చూపించింది. పంత్ ప్లేస్ లో లక్నో సూపర్ జాయింట్స్ లోకి వెళ్తున్న కుల్దీప్ యాదవ్ ఒంటిచేత్తో మ్యాచ్ లు గెలిపించగల కేపబిలిటీ ఉన్న స్పిన్నర్. లక్నో పిచ్ లపై కుల్దీప్ బౌలింగ్ చాలా ఎఫెక్టివ్ గా ఉంటుందని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఈ బిగ్ ట్రేడింగ్ ఐపీఎల్ 2027 సీజన్ విజువల్స్ ను కంప్లీట్‌గా మార్చేయబోతోందని తెలుస్తోంది.



# ప్రముఖ దర్శకుడు సాయి కిరణ్ అడివి చేతుల మీదగా "గాసిప్" చిత్ర ట్రైలర్ లాంచ్

## ఈ నెల 26న థియేటర్స్ లో గ్రాండ్ విడుదల

మోస్ట్ టాలెంటెడ్, ఎనర్జిటిక్ రాశి సింగ్ ప్రధాన పాత్రలో నటిస్తున్నా వైభవ్ సినీ స్కల్ప్ట్ స్టూడియోస్ బ్యానర్‌పై యతి నిర్మాతగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం "గాసిప్". నేటి తరానికి కనెక్ట్ అయ్యే ఎమోషన్స్, అందమైన ప్రేమ కథతో మేళవిస్తూ సోషల్ సెటైర్ గా డైరెక్టర్ వైభవ్ కౌండిన్య ద్వారా ఈ చిత్రం తెరకెక్కుతోంది. శక్తికాంత్ కార్తీక్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రానికి సతీష్ సినిమాటోగ్రఫీ చేయగా జై కుమార్ ఎడిటింగ్ చేశారు. రవివర్మ కీలక పాత్రలో కనిపించనున్న ఈ చిత్రంలో మహేష్ యడ్లపల్లి, 30 ఇయర్స్ పృథ్వీరాజ్, ఆర్టిస్ట్ విజయ్ అదిరాజు, గురు చరణ్, ఫాల్గుణి, శృతి తదితరులు నటించగా ఈ నెల 26న విడుదలకు సిద్ధమవగా ప్రముఖ దర్శకుడు సాయి కిరణ్ అడివి చేతుల మీదగా ఈ చిత్ర లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నటుడు మహేష్ యడ్లపల్లి మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సాయి కిరణ్ అడివి గారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు. ప్రస్తుత సమాజంలో చూస్తున్న కొన్ని సంఘటనలకు దగ్గరగా ఉన్న ఒక విషయాన్ని సినిమాగా చేశాము. ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుంది. నాకు అవకాశం ఇచ్చిన వైభవ్ గారికి, యతి గారికి థాంక్స్. రాశి సింగ్ గారితో పని చేయడం సంతోషకరం. శక్తికాంత్ కార్తీక్ గారు సినిమాకు మంచి సంగీతాన్ని అందించారు. అందరూ మా సినిమాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను" అన్నారు. నటుడు గురు చరణ్ మాట్లాడుతూ... "గాసిప్ చిత్రం కోసం నాకు వైభవ్ గారు కాంటాక్ట్ చేశారు. నా క్యారెక్టర్ గురించి చెప్పిన తర్వాత ఆయన చేసిన ఆడిషన్ నాకు ఛాలెంజ్ గా అనిపించింది. షూటింగ్ కూడా చాలా త్వరగా, ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తయింది. వైభవ్ గారికి ఏం కావాలో మంచి క్లారిటీ ఉంది. ఆయన ఆర్టిస్ట్ లకు ఇచ్చే గౌరవం కూడా అలాగే ఉంటుంది. నిర్మాత యతి గారు మమ్మల్ని బాగా చూసుకున్నారు. నటీనటులు అందరూ బాగా కలిసిపోయారు" అన్నారు. నిర్మాత యతి మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ థాంక్స్. ఈ సినిమా కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున థాంక్స్. ఈ కార్యక్రమానికి వచ్చి మమ్మల్ని, మా చిత్రాన్ని ఎంకరేజ్ చేస్తున్న సాయి కిరణ్ అడివి గారికి స్పెషల్ థాంక్స్. దర్శకునికి ఒక ప్రత్యేకత ఉంటుంది. అటువంటి ప్రత్యేకత ఉన్న దర్శకుడు వైభవ్. వైభవ్ చాలా ఫాస్ట్ గా పని చేస్తారు. ఒక మంచి కంటెంట్ ఉన్న ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాను" అన్నారు. నటుడు పృథ్వీ రాజ్ మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. వైభవ్ ఎడిట్ వెర్షన్ తెలిసిన దర్శకుడు. ఒక మంచి విషయం వెంటనే వెళ్ళాదు కాని చెడు విషయం వేగంగా వెళుతుంది. ఈ సినిమా అటువంటి విషయాలను తీసుకుని చేసింది. నా పాత్ర సమాజం పట్ల ఒక వ్యక్తి చేసే చర్యలకు ఎఫెక్ట్ చూపించేలా ఉంటుంది. ఒకప్పటి గొప్ప దర్శకులు ఎలా కష్టపడి గొప్ప సినిమాలు ఇచ్చారో వైభవ్ కూడా అలాగే గొప్ప సినిమా ఇస్తున్నారు. దర్శకునికి కావలసిన అన్ని గుణాలు ఉన్న వ్యక్తి. సినిమా విజయానికి మీడియా వారు సపోర్ట్ చేయాలి, ప్రేక్షకులు ఆదరించాలి అని కోరుకుంటున్నాను" అన్నారు. అతిథిగా హాజరైన దర్శకుడు సాయి కిరణ్ అడివి మాట్లాడుతూ... "వైభవ్ నాకు ఎంతోకాలం నుండి పరిచయం ఉన్న వ్యక్తి,



చాలా క్లారిటీ ఉన్న వ్యక్తి. నాకు ఈ ఈవెంట్ కోసం పిలిచే వరకు నాకు ఈ సినిమా చేస్తున్నట్లు తెలీదు. వేరే వారి సహాయం లేకుండా అంతా తన స్వయం కృషితో చేసుకున్నాడు. స్టేజ్ పై ఉన్న కొంత మందితో గతంలో కలిసి పని చేశాను. ఈ చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు. చిత్ర దర్శకుడు వైభవ్ కౌండిన్య మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. నా తొలి చిత్రం "గాసిప్"కు మీరు చూపిస్తున్న ఆదరణకు ధన్యవాదాలు. ఈ సినిమాకు నేను రచయితగా, దర్శకుడిగా పని చేశాను. మన జీవితాల్లో గాసిప్ అనేది సాధారణ విషయమే. కానీ మనం సరదాగా మాట్లాడే మాటలు కొన్నిసార్లు ఇతరుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి. ఆ ప్రభావం ఎలా ఉంటుందో చూపించాలనే ఉద్దేశంతో ఈ సినిమాను రూపొందించాం. ఇందులో నా జీవితంలో, నా స్నేహితుల జీవితాల్లో జరిగిన కొన్ని నిజ సంఘటనలు కూడా ఉన్నాయి. మాటకు చాలా శక్తి ఉంది. ఒక మాట మనిషిని నిలబెట్టగలదు, అదే మాట అతడిని కూల్చగలదు. అందుకే ఇతరుల గురించి మాట్లాడేటప్పుడు బాధ్యతతో ఉండాలి అనే సందేశాన్ని ఈ చిత్రం ఇస్తుంది. ఈ సినిమా కోసం కష్టపడ్డ నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, నటీనటులు, నా స్నేహితులు మరియు కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్యంగా నన్ను నమ్మి ఈ సినిమా చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నేను రుణపడి ఉంటాను. "గాసిప్" కేవలం ఒక సందేశాత్మక చిత్రం మాత్రమే కాదు, ప్రేక్షకులను ఆలోచింప జేసే భావోద్వేగ ప్రయాణం. అందరూ థియేటర్లలో చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను" అన్నారు. హీరోయిన్ రాశి సింగ్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. ముందుగా మా సినిమా ట్రైలర్, పాట విడుదల చేసి మాకు మద్దతుగా నిలిచిన సాయి కిరణ్ గారు, వంశీ గారు, పృథ్వీరాజ్ గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు. అలాగే ఎప్పుడూ నన్ను, మా సినిమాలను ప్రోత్సహిస్తున్న మీడియా మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. "గాసిప్" సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. ఒక చిన్న గాసిప్ కూడా ఒక వ్యక్తి జీవితాన్ని ఎలా తలకిందులు చేస్తుందో చూపించే కథ ఇది. ఇది నా తొలి మహిళా ప్రధాన చిత్రం కావడంతో నాకు చాలా బాధ్యతగా, కొంచెం భయంగా కూడా అనిపిస్తోంది. ఈ సినిమా కోసం నాపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన దర్శకుడు వైభవ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. నాకంటే ఆయనకే నాపై ఎక్కువ నమ్మకం ఉండేది. నిర్మాత యతి గారు కూడా ఎక్కడా రాజీ పడకుండా సినిమాకు అవసరమైన అన్ని వనరులు అందించారు. మా డీవోపీ సతీష్ గారు, సహనటులు, సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో కష్టపడి పనిచేశారు. ఈ సినిమాలో నేను నటిగా మాత్రమే కాకుండా, డ్యాన్స్ విషయంలో కూడా కొత్తగా ప్రయత్నించాను. అందుకు సహకరించిన ఫాల్గుణి మాస్టర్, సునీల్ మాస్టర్‌లకు ధన్యవాదాలు. ఈ సినిమా మొత్తం టీమ్ కృషితో రూపొందింది. జూన్ 26న విడుదల అవుతున్న "గాసిప్" చిత్రాన్ని అందరూ థియేటర్లలో చూసి ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ ముగించారు.



## ఘనంగా "నా గురించి నీకు తెలియాలి" మూవీ ప్రారంభం

జ్ఞానమ్మ కలివెల సమర్పణలో సంజన మూవీ మేకర్స్ పతకం పై విశ్వ, ఐశ్వర్య, అనూష హీరో హీరోయిన్లుగా వెంకటేష్ కలివెల ను దర్శకుడిగా పరిచయం చేస్తూ సంజన కలివెల నిర్మిస్తున్న "నా గురించి మీకు తెలియాలి" లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్టైన్మెంట్ చిత్రం ఇటీవల ప్రారంభం అయినది. హీరో హీరోయిన్లు పై చిత్రికారంచిన ముహూర్తము సన్నివేశానికి క్లాప్ అమిత్ తివారి, కెమెరా స్విచ్ ఆన్ కుమారి సంజన, వెంకటేష్ ఫస్ట్ షాట్ డైరెక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు వెంకటేష్ కలివెల మాట్లాడుతూ.... రొమాంటిక్ ఎంటర్టైన్మెంట్ తో సాగె ట్రై యాంగిల్ లవ్ స్టోరీ అని ఈచిత్రంలో నాలుగు పాటలు, నాలుగు ఫైట్లు ఉంటాయి, ముఖ్యంగా హీరో "నా గురించి నీకు తెలియాలి" అని చెప్పే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ సినిమాకె హైలైట్ అన్నారు. నిర్మాత సంజన కలివెల మాట్లాడుతూ.... ఈనెల ఆఖరునుంచి భీమవరం, నర్సాపురం, అంతర్వేది పరిసర ప్రాంతాలలో ఏకాదాటి గా 34 రోజుల్లో షూటింగ్ పూర్తిచేస్తామన్నారు. హీరో విశ్వ మాట్లాడుతూ... నా మొదటి సినిమాకె ఇలాంటి యాక్టింగ్ స్కోప్ ఉన్న కథ రావటం అదృష్టంగా భావిస్తున్నాను. హీరోయిన్ ఐశ్వర్య మాట్లాడుతూ... ఈసినిమాలో నేను మీ పక్కింటి అమ్మాయిలా గ్లామర్ గా కనిపిస్తాను. హీరోయిన్ అనూష మాట్లాడుతూ... ఈచిత్రంలో నేను ప్లే చేసే రోల్ అందరికి నచుతుందిన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ వర్ధన్ మాట్లాడుతూ... నాలుగు పాటలు రికార్డింగ్ పూర్తిచేశాం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కి కూడా మంచి స్కోప్ ఉన్న చిత్రమని అన్నారు.



## రుత్విక్, విశాఖ ధిమాన్ 'రాజా ది రాజా' జూలై 17న మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్

**యూత్‌ఫుల్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచిన 'రాజా ది రాజా' చిత్రం మూవీ లవర్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేస్తోంది. రుత్విక్, విశాఖ ధీమన్ జంటగా నటిస్తున్న ఈ యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు అనిల్ బోయిడపు దర్శకత్వం వహిస్తున్నారు. వృందావన్ క్రియేషన్స్ బ్యానర్‌పై కె. నిహారికా దాసరి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కె. శ్రీలతా రెడ్డి సమర్పిస్తున్నారు. తాజాగా చిత్ర బృందం ఈ సినిమాను జూలై 17న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది.**

ప్రముఖ నిర్మాణ, పంపిణీ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి ముందుకు రావడం విశేషం. దీంతో సినిమా మరింత గ్రాండ్ గా ప్రేక్షకులను చేరుకునే అవకాశం లభించనుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో హీరో, హీరోయిన్‌ల మధ్య కెమిస్ట్రీతో పాటు వారి సరదా ప్రయాణాన్ని హైలైట్ చేశారు. కలర్ ఫుల్ విజువల్స్, ఆకట్టుకునే డిజైన్ చిత్రంలోని రొమాంటిక్ మూడ్‌ను ప్రజెంట్ చేస్తోంది. రుత్విక్, విశాఖ ధీమన్ ఉత్సాహంగా, ఎనర్జీతో కనిపిస్తున్నారు. వీరిద్దరి కెమిస్ట్రీ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా మారింది. ఈ చిత్రానికి మార్క్ కె రాబిన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. రవికిరణ్ బోయిడపు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, విజయ్ కుమార్ పసుపులేటి ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ చిత్రంలో సాయికుమార్, డాక్టర్ నరేష్ విజయకృష్ణ, అవసరాల శ్రీనివాస్, విష్ణు ఓయి, పార్వతీశం, రాజశ్రీ నాయర్, రోహిణి, బద్రం, మైమ్ మధు, ఆనంద్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ వంటి ప్రముఖ పంపిణీ సంస్థ ఈ చిత్రాన్ని విడుదల చేయడం ట్రేడ్ వర్గాల్లో సినిమాపై పెరుగుతున్న నమ్మకాన్ని సూచిస్తోంది. విడుదల తేదీ ఖరారవడంతో పాటు ప్రమోషన్స్ కూడా వేగం పుంజుకున్నాయి. చిత్ర బృందం ప్రచారం ముమ్మరం చేయడానికి సిద్ధంగా ఉంది. 'రాజా ది రాజా' యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే రిఫ్రెషింగ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులని అలరించనుంది.

## విజయ్‌ను అన్ ఫాలో చేసిన త్రిష

కొన్ని నెలలుగా సోషల్ మీడియాలో విజయ్‌- త్రిష పేర్లు వైరలైన విషయం తెలిసిందే. వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వీరిద్దరూ విడిపోయారని ప్రచారం జరుగుతోంది. జూన్ 22న విజయ్ పుట్టినరోజు కావడంతో సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ సీఎం అయ్యాక తొలి పుట్టినరోజు కావడంతో త్రిష విషెస్ కోసం అందరూ ఎదురుచూశారు. ప్రతి సంవత్సరం ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపే త్రిష మాత్రం ఈసారి ఎలాంటి పోస్ట్ పెట్టకపోవడంతో నెట్టింట కొత్త చర్చ ప్రారంభమైంది. కొన్నేళ్లుగా విజయ్ పుట్టినరోజున ఆయనతో కలిసి దిగిన అరుదైన ఫొటోలను త్రిష పంచుకునే వారు. కానీ, ఈసారి ఆమె మౌనంగా ఉండడంతో పాటు.. ఇన్‌స్టాగ్రామ్‌లో విజయ్‌ను అన్‌ఫాలో చేశారు. దీంతో ఈ అంశంపై నెట్టింట చర్చ జరుగుతోంది.



## 'వసుదేవసుతం' చిత్రంలోని కంటెంట్ అందరికీ నచ్చుతుంది..


### ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాస్టర్ మహేంద్రన్

రెయిన్‌బో సినిమాస్ బ్యానర్ మీద ధనలక్ష్మి బాదర్ల నిర్మాణంలో వైకుంఠ్ బోను తెరకెక్కించిన చిత్రం 'వసుదేవసుతం'. ఈ సినిమాలో మాస్టర్ మహేంద్రన్, అంబికా వాణి జంటగా నటించారు. ఇప్పటి వరకు మూవీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సినిమాని జూలై 10న రిలీజ్ చేయబోతోన్నారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా మంగళవారం నాడు ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఒరిస్సాలోని వాసుదేవుని ఆలయం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఆలయంలోని బ్రహ్మ పదార్థం కోసం శత్రు మూకలు చేసే విన్యాసాన్ని అడ్డుకునే పాత్రలో హీరో మహేంద్రన్ అదరగొట్టేశారు. యాక్షన్ సీక్వెన్స్, బీజీఎం అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయి. 'ఆయుధం వస్తోంది'.. 'దేవుడి అస్థిత్వాన్ని ప్రశ్నించే ఎవ్వడికీ భూమ్మీద బతికే హక్కు లేదు'.. అనే డైలాగ్స్.. ట్రైలర్ చివర్లో గరుత్మంతుడి షాట్ అదిరిపోయాయి. ట్రైలర్ ఒక్కసారిగా ప్రేక్షకుల్లో అంచనాల్ని పెంచేసింది. ఈ మేరకు నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో.. మాస్టర్ మహేంద్రన్ మాట్లాడుతూ .. ''వసుదేవసుతం' కోసం నిర్మాతలు చాలా కష్టపడ్డారు. కథను నమ్మి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఖర్చు పెట్టారు. దర్శకుడు ఎన్నో కష్టాల్ని ఎదుర్కొని ఈ మూవీని పూర్తి చేశారు. కృష్ణుడి మీద తీసిన ఈ కంటెంట్ జనాలకు నచ్చాలని బాగా తెరకెక్కించారు. ఇందులో అద్భుతమైన కంటెంట్ ఉంది. ఇలాంటి ఓ పాత్ర, సినిమా దొరకడం నా అదృష్టం. నిర్మాత మీదున్న నమ్మకంతోనే అడ్వాన్స్‌లాంటివి అడగలేదు. ఏ నటుడి నుంచి ఎంత రాబట్టుకోవాలనేది దర్శకుడు వైకుంఠ్‌కి చాలా బాగా తెలుసు. అంబికా వాణి చక్కగా నటించారు. జిజు కెమెరా వర్క్, మణిశర్మ గారి మ్యూజిక్ సినిమాకు ప్లస్ అవుతాయి. జూలై 10న మా చిత్రం రాబోతోంది. అందరూ థియేటర్లో మా సినిమాని చూసి ఆశీర్వదించండి' అని అన్నారు. దర్శకుడు వైకుంఠ్ బోను మాట్లాడుతూ .. 'నిర్మాత గారికి ముందు ఓ రెండు కథలు చెప్పాను. అవి బాగానే ఉన్నాయని అన్నారు. మళ్లీ ఒరిస్సాలోని ఫేమస్ టెంపుల్ బ్యాక్ డ్రాప్‌లో ఓ కథను రాసుకున్నాను. ఆ కథ చెప్తే.. అంతకు ముందు చెప్పిన వాటిని పక్కన పెట్టేయండని నిర్మాత అన్నారు. మహేంద్రన్ గారికి కథ చెప్పిన వెంటనే ఓకే అన్నారు. మణిశర్మ గారికి కథ చెప్పాను. నచ్చితేనే చేయండి అని ఆయనతో అన్నాను. కథ నచ్చడంతో వెంటనే పని ప్రారంభించారు. మా సినిమా జూలై 10న రాబోతోంది. మూవీ చూసిన తర్వాత మణిశర్మ గారి పాటలు, ఆర్ఆర్ గురించి కచ్చితంగా మాట్లాడతారు. డైలాగ్స్ బాగుంటాయి. వీఎఫ్ఎక్స్ వర్క్ బాగా వచ్చింది. ఇది వన్ మెన్ షో. చివరి 45 నిమిషాలు నెక్ట్స్ లెవెల్లో ఉంటుంది. నా మూవీ ఎవ్వరినీ నిరాశపర్చదు. అందరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. నిర్మాత త్రినాథ్ కేశవ మాట్లాడుతూ .. ''వసుదేవసుతం' మాకు తొలి చిత్రం. మా సినిమాలో అందరూ అద్భుతంగా నటించారు. మాకు సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా మూవీ జూలై 10న రాబోతోంది. అందరూ మా సినిమాని చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు. అంబికా వాణి మాట్లాడుతూ .. ''వసుదేవసుతం' సినిమాకు పని చేయడం ఆనందంగా ఉంది. నాకు తెలుగు సరిగ్గా రాలేదు. నేను నేర్చుకుంటాను. నాకు ఇందులో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. నాకు భాష రాలేదు అని ఎవ్వరూ నన్ను నిరుత్సాహ పర్చలేదు. అందరూ నాకు సపోర్ట్ చేశారు. మహేంద్రన్‌తో పని చేయడంతో సంతోషంగా ఉంది. మా సినిమా జూలై 10న రాబోతోంది. అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. అజయ్ సాయి మాస్టర్ మాట్లాడుతూ .. ''వసుదేవసుతం' సినిమాలో రెండు పాటల్ని కొరియోగ్రఫీ చేశాను. చాలా గ్యాప్ తరువాత మళ్లీ మణిశర్మ గారి పాటకు పని చేశాను. ట్రైలర్ నాకు చాలా నచ్చింది. మాస్టర్ మహేంద్రన్ ఇందులో అద్భుతంగా నటించాడు. ఈ మూవీ మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.



## మా ఇంటి బంగారాన్ని అభినందించిన మెగాస్టార్

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం విడుదలైన తర్వాత మంచి స్పందనను అందుకుంటోంది. దర్శకుడు రాజ్ నిడిమోరుతో వివాహం అనంతరం సమంత నటించిన తొలి సినిమా కావడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. జూన్ 19న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి వసూళ్లను నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సమంత, రాజ్ నిడిమోరు దంపతులతో పాటు దర్శకురాలు నందిని రెడ్డి, చిత్ర యూనిట్ సభ్యులను తన నివాసానికి ఆహ్వానించిన ఆయన, సినిమా విజయంపై శుభాకాంక్షలు తెలిపారు. సినిమా చూసిన అనంతరం చిరంజీవి తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, మా ఇంటి బంగారం చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఉమ్మడి కుటుంబం నేపథ్యంలో యాక్షన్, భావోద్వేగాలను అందంగా మేళవిస్తూ దర్శకురాలు నందిని రెడ్డి తనదైన శైలిలో వినోదాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు అని పేర్కొన్నారు. అలాగే సమంత నటనను ప్రత్యేకంగా ప్రశంసించిన ఆయన, సమంత నటన అద్భుతంగా ఉంది. ముఖ్యంగా చీరకట్టులో ఆమె చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇటువంటి మహిళా ప్రాధాన్య చిత్రాలు తెలుగు సినీ పరిశ్రమకు అవసరం. ఈ విజయానికి సమంత, నందిని రెడ్డి, రాజ్ మరియు మొత్తం చిత్ర బృందానికి హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. మరోవైపు జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆహ్వానిస్తున్న సమంత, రాజ్ దంపతులకు ప్రత్యేక అభినందనలు అని ఆయన పేర్కొన్నారు. చిరంజీవి సతీమణి సురేఖ సమంత దంపతులకు కొత్త బట్టలు పెట్టి ఆశీర్వదించారు. ఈ కామెంట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీసింది. ముఖ్యంగా 'కొత్త అధ్యాయం' అనే పదం అభిమానుల దృష్టిని ఆకర్షించింది.




Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 68-5-1/1,Near Municipal Complex , Patamata,N.T.R , Andhra Pradesh-520010 .Editor : Sudheer kumar katepally ph: 9000657700, PRGI NO: APTEL/26/A2264